18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 27 సెప్టెంబర్ 2024 పేజీలు : 12

# వీరవనిత చాకలి ఐలమ్మ : సీఎం రేవంత్‌రెడ్డి

## చాకలి ఐలమ్మ జయంతిలో పాల్గొన్న కాంగ్రెస్ మండల నేతలు



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 26): చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని గురువారం హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లో తన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి ఐలమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సీఎం మాట్లాడుతూ మిగతా 2లో

# ఐలమ్మ ఆశయాలు కొనసాగిద్దాం



– ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు26) : పెత్తందారీ విదానాలకు వ్యతిరేఖంగా పోరాడి తెలంగాణ ప్రజల అస్థిత్వాన్ని కాపాడిన వీరనారి చిట్యాల ఐలమ్మ ఆశయాలు కొనసాగిద్దామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపు నిచ్చారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర మాట్లాడుతూ వెట్టి చాకిరి నుండి తెలంగాణ ప్రజల విముక్తి కోసం భూమి, భుక్తి కోసం సాగిన సాయుద పోరాటంలో పాల్గొన్న వారిలో చాకలి ఐలమ్మ ప్రముఖ పాత్ర పోషించింద ని గుర్తు చేశారు. అంతటి ప్రాధాన్యం కలిగిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమైన విషయం అన్నారు. చాకలి ఐలమ్మ చరిత్ర భావి తరాలకు తెలిసేలా కోఠి ఉమెన్స్ కాలేజికి ముఖ్యమంత్రి రేవ ంత్ రెడ్డి ఆమె పేరును పెట్టారని అన్నారు. అంతేకాకుండా చాకలి ఐలమ్మ మనవరాలు శ్వేత ను ప్రభుత్వ గుర్తింపు పదవుల్లో నియమిస్తున్నట్లు తెలిపారు. ఐలమ్మ ఆశయాల సాదనకు అన్ని వర్గాలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం తాలుకా అధ్యక్షులు పెంటయ్య, పట్టణ అధ్యక్షులు నందిగామ రాంచందర్, మాజీ జెడ్పిటిసి వెంకట్ రాంరెడ్డి, కాంగ్రెస సీనియర్ నాయకులు బాబర్ అలీఖాన్, చెంది తిరుపతి రెడ్డి, గంగ్రాతి బాలరాజ్ గౌడ్, కొంకళ్ళ చెన్నయ్య, దంగు శ్రీనివాస్, అగ్గనూరి బస్వం, రాజు, ఇబ్రాహిం, ఖదీర్ జాంగారి రవి, ముబారఖ్ ఖాన్, డాకం మనీష్, చించోడ్ అనంతం, లింగారెడ్డి గూడ అషోక్, దేవగిరి కృష్ణ, నందిగామ శంకర్, అంతయ్య, రాజు, అనిల్, మల్లేష్, శ్రీశైలం, నర్సింహ్మ, గణేష్, కిరణ్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిల్లులు ఇస్తారా... చావమంటారా...?

★ మన ఊరు మన బడి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి ★ మెడలో ఊరితాడు వేసుకుని నిరసన



పరిగి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26)ః మన ఊరు మన బడి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ పరిగి పట్టణంలో అంబేద్కర్ విగ్రహం ముందు పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పని చేసిన కాంట్రాక్టర్ లతో మెడలో ఊరితాడు వేసుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్, పనులు చేసిన చైర్మన్లు మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు – మన బడి పథకంలో భాగంగా పనులు పూర్తి చేసి ఏడాదిన్నర గడచిన బిల్లులు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల అభివృద్ధితోనే గ్రామాల భవిష్యత్తు బాగుంటుందనే సదుద్దేశ్యంతో భార్యల మెడలో బంగారం అమ్మి,అప్పులు చేసి పనులు పూర్తి చేస్తే ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం భాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అమ్మ ఆదర్శ పాఠశాలల పథకంలో భాగంగా చేపట్టిన పనులకు బిల్లులు చెల్లిస్తు న్నారు కానీ తమ బిల్లులు మాత్రం చెల్లించడంలేదని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. బిల్లులు చెల్లించకపోతే తమకు చావే శ్యరణ్యమంటూ కాంట్రాక్టర్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల, దోమ, పరిగి మండలాలకు సంబంధించిన పనులు చేసిన కుల్కచర్ల చైర్మన్లు విద్యార్థులు తల్లిదండ్రులు రవి వెంకటయ్య నర్సింలు కొండారెడ్డి వెంకట్ అరవింద్ బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ గడుసు మైపాల్.ఎస్ ఎం సీ చైర్మన్ విచందర్ ( మాజీ ఎస్ఎంసి ఛైర్మెన్) వెంకటయ్య గర్లపల్లి ఆంజనేయులు బడంపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి అయినప్పుడు ఎంపిటిసి ఆంజనేయులు హెచ్ఎంసి చైర్మన్ పొట్టి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల్లో స్కిల్స్ పెంచి ఉద్యోగాలు కల్పించడమే టాస్క్ లక్ష్యం

▶▶ తెలంగాణలోని 2500 కళాశాలల్లో టాస్క్‌కు అనుసంధానంగా 740 డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలు ▶▶ టాస్క్ ద్వారా యువత, నిరుద్యోగులకు వృత్తి నైపుణ్యతపై శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పనకు కృషి ▶▶ 2004లోనే దివంగత వై.ఎస్ ప్రభుత్వం జవహర్ నాలేడ్జీ (జె.కె.సి) సెంటర్లు ఏర్పాటు ▶▶ ముచ్చర్లలో స్కిల్ యూనివర్సిటీ, టాస్క్ మెయిన్ క్యాంపస్ ఏర్పాటు ▶▶ అక్టోబర్ 12 నుండి టాస్క్ ద్వారా శిక్షణా తరగతులు ప్రారంభం ▶▶ టాస్క్ సి.ఓ.ఓ బాధ్యతలతో పాటు వారంలో ఒకరోజు కల్వకుర్తి నియోజకవర్గంలో పర్యటిస్తా ▶▶ పేదల అభ్యున్నతికి ఐక్యతా ఫౌండేషన్ సేవలు నిరంతరం కొనసాగిస్తాం : మేజర్‌న్యూస్ జిల్లా ప్రతినిధితో టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 26):డిగ్రీ, పి.జి, ఇంజనీరింగ్ వంటి ఉన్నత విద్యలుండి కూడ ఉద్యోగావకాశాలకు ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత స్కిల్స్ పెంచి నిపుణులుగా తీర్చిదిద్ది ఉపాధి కల్పించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలేడ్జ్ (టాస్క్)ను ఏర్పాటుచేసినట్లు టాస్క్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని 2500 డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలల్లో టాస్క్‌కు అనుబంధంగా 740 కళాశాలలు ఉన్నాయని, ప్రైభుత్వ, ప్రైవేటు సంస్థలకు అవసరమైన ఉద్యోగులను అందించడానికి టాస్క్ కృషిచేస్తుందని ఆయన వెల్లడించారు. టాస్క్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మేజర్‌న్యూస్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధితో మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్, డిగ్రీ తర్వాత ఏ కోర్సు చేస్తే ఏ ఏ ప్రయోజనాలు ఉంటాయనే కెరీర్ గైడెన్స్ ఇచ్చి ఉన్నత విద్యలున్న నిరుద్యోగులకు వృతి నైపుణ్యతతో కూడిన శిక్షణ ఇవ్వడంతో పాటు టాస్క్ వారికి ఉపాధి కల్పిస్తుందని తెలిపారు. ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, మెకానికల్ వంటి కోర్సుల చేసినవారిని మరింత నిపుణులుగా తీర్చిదిద్ది వారికి వివిధ కంపెనీలలో ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం 2004లోనే జెకెసి జవహర్ నాలేడ్జీ సెంటర్లు ఏర్పాటుచేయబడ్డాయని, భారతదేశంలోనే మొట్టమొదటగా స్కిల్ యూనివర్సిటి ఏర్పాటును తెలంగాణ ప్రభుత్వం ఆచరణలో పెట్టిందని సి.ఓ.ఓ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటిని ఏర్పాటుచేసి దానికి ఆనంద్ మహీంద్రాను చైర్మన్‌గా నియమించడం జరిగిందని పేర్కొన్నారు. మిగతా 2లో

# భారీ వర్షాలకు కూలిన పేదల ఇండ్లు





చౌడాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26)ః అకాల భారీ వర్షాల కారణంగా చౌడాపూర్ మండల పరిధి లోని కొత్తపల్లి గ్రామంలో పేద కుటుంబాలకు చెందిన పలువురు ఇండ్లు కూలి పోవడం జరిగింది. ఇట్టి విష యాన్ని గ్రామస్తుల ద్వారా సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ ప్రభులు,ఆర్ ఐ లింగప్ప, జూనియర్ అసిస్టెంట్ జగన్,గ్రామ పంచాయతీ కార్యదర్శి రంజిత్ ఎడ్ల శివమ్మ,జంబుల సాయమ్మ ఇండ్లను పరిశీలించి ప్రభుత్వం నుంచి అందే తగిన సహాయ సహకారాలను అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఎడ్ల శివమ్మ కుటుంబంలో ఆరుగురు సభ్యులు ఉండడంతో వారు ఉండటానికి ఇల్లు లేక నిరాశ్రయులయ్యామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా ఎవరివైనా మట్టి ఇండ్లు కూలిపోవడానికి ఉంటే వాళ్లు ఇళ్లను ఖాళీ చేసి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అనువైన ప్రదేశాల్లో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల్లో స్కిల్స్ పెంచి ఉద్యోగాలు కల్పించడమే టాస్క్ లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి...** ఉద్యోగాల కొరకు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇస్తే అందులో1:50 నిష్పత్తిలో దరకాస్తులు వస్తాయని, అందులో అర్హతతో పాటు నైపుణ్యత కల్గినవారికే ఉద్యోగం దక్కుతుంద ని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ఒప్పందంతో కూడిన ఒక సంస్థను ప్రారంభం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టాస్క్‌కు రూపకల్పన చేసినట్లు వివరించారు. వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న 140 ఇండస్ట్రీస్ ప్రతినిధులతో ఇటీవలే సమావేశం నిర్వహించ వారి సలహాలు, సూచనలు తీసుకున్నట్లు సుంకిరెడ్డి తెలిపారు.

అక్టోబర్ 12 నుండి స్టాఫ్ కాలేజ్‌లో తాత్కాలిక శిక్షణా తరగతులు

నిరుద్యోగ యువతకు టాస్క్ ద్వారా శిక్షణ ఇచ్చి స్కిల్స్ పెంచేందుకు అక్టో బర్ 12 నుండి హైద్రాబాద్ స్టాఫ్ కాలేజ్‌లో తాత్కాలిక తరగతులు ప్రారంభించడం జరుగుతుందని సి.ఓ.ఓ సుంకిరెడ్డి వెల్లడించారు. స్కిల్ యూనివర్సిటితో పాటు ముచ్చర్లలో టాస్క్ మెయిన్ క్యాంపస్ ఏర్పాటుచేయడం జరుగుతుందని, అదేవిధంగా ప్రతి జిల్లా, రీజినల్, డివిజన్ కేంద్రాలలో టాస్క్‌కు అనుబంధ కేంద్రాలు ఏర్పాటుచేయబడతాయని వివరంచారు. టాస్క్ ద్వారా డిగ్రీ, పీ.జి, ఇంజనీరింగ్ వంటి ఉన్నత విద్యలున్న వారికే కాకుండ విద్యార్హతలను బట్టి సర్టిఫికేట్ కోర్సులు, డిప్లమా కోర్సలను 3 నుండి 4 వారాల కాలవ్యవధితో శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. టాస్క్ ద్వారా వృత్తి నైపుణ్యత , శిక్షణ పొందిన నిరుద్యోగులు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో సులువుగా ఉద్యోగాలు పొందగలరని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

టాస్క్ బాధ్యతలతో పాటు వారంలో ఒకరోజు నియోజకవర్గంలో పర్యటిస్తా తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలేడ్జ్ (టాస్క్) చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే వారంలో ఒకరోజు కల్వకుర్తి నియోజకవర్గంలో పర్యటించి మారుమూల గ్రామాలు, తాండాల పేదలకు ఐక్యతా ఫౌండేషన్ సేవలు అందిస్తానని టాస్క్ సి.ఓ.ఓ, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి లక్ష్యంగా గత మూడు దశాబ్ధాల క్రిందట ఏర్పాటుచేసిన ఐక్యతా ఫౌండేషన్ ద్వారా కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా కోట్ల రూపాయలు వెచ్చించి పాఠశాలల్లో వసతుల కల్పన, గ్రామాలు, తాండాలలో దేవాలయాలు, రహదారులు, అంతర్గత మురుగుకాల్వల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలో మెగా జాబ్‌మేళాను ఏర్పాటుచేసి వేలాది మంది నిరుద్యోగులకు పేరొందిన కంపెనీలలో ఉద్యోగాలు కల్పించేలా ఐక్యతా ఫౌండేషన్ కృషిచేసిందని వెల్లడించారు. అంతేగాకుండ దక్షణ భారతదేశంలోనే పేరుగాంచిన శంకరా నేత్రాలయ వారిచే ఇటీవలే కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండల కేంద్రంలో వేలాది మందికి ఉచిత కంటిపరీక్షలు, శస్త్రచికిత్సలు ఫౌండేషన్ ద్వారా పూర్తిచేసినట్లు, తొందరలోనే ఆమనగల్లు మండల కేంద్రంలో క్యాంపు ఏర్పాటుచేసేందుకు కార్యచరణ సిద్ధం చేసినట్లు ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి వివరించారు. కల్వకుర్తి నియోజకవర్గ పేదల అభ్యున్నతికి ఐక్యతా ఫౌండేషన్ సేవలు నిరంతరం కొనసాగిస్తామని సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి వెల్లడించారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రజల వైఫల్యాలను ఎండగట్టిన ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి



మొయినాబాద్ మేజర్ న్యూస్ : బిజెపి సభ్యత్వ నమోదు తో ప్రజల్లో జాతీయవాదం పెంపొందించాలని దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారతదేశాన్ని ఆదర్శంగా నిలుపుతున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ కొరకు ప్రజలకు తెలిసేలా అవగాహన కల్పించాలని పార్లమెంట్ సభ్యుడు బిజెపి ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు గురువారం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మామిడి ఆధ్వర్యంలో మండల పరిధిలోని పెద్ద మంగళారం గ్రామంలో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వారు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జాతీయ సంఘటన్ సహాయ మంత్రి అరవింద్ మీనన్ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు తో ప్రజల్లో జాతీయవాదాన్ని పెంపొందించాలని తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ ప్రజలను మోసం చేసి పబ్బం గడిపితే ఇప్పుడు మరోసారి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రజా ప్రయోజనాలు లేని పనులు చేస్తూ కాలయాపన చేస్తుందని ఏదేమ చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతసేపు బిఆర్ఎస్ పార్టీ అది చేసింది ఇది చేసింది అని చెప్పడం తప్ప ఇంతవరకు రాష్ట్రంలో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని అన్నారు రైతుల ఖాతాలో ఇంతవరకు రైతుబంధు రుణమాఫీ వేయలేదన్నారు రాష్ట్రంలో నియోజకవర్గంలో ఏ గ్రామంలో చూసినా గుంతల రోడ్లు బురదమయమైన వీధులతో గ్రామాలు హస్తావిస్తాంగా కనిపిస్తున్నాయన్నారు ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలో అమలు చేయలేదు కాబట్టే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం లేదన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రజలను దారి మళ్ళించేందుకే హైదరాబాద్ తో ఐదు గ్రామాలు చేస్తున్నారని వారు విమర్శించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి మాజీ శాసనసభ్యుడు కేఎస్ రత్నం కంచర్ల ప్రకాష్ జిల్లా సభ్యత్వ ఇన్చార్జ్ మదన్మోహన్ గుప్తా మండల ఇన్చార్జి పల్లె శేఖర్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి మాజీ జిల్లా అధ్యక్షుడు అంజన్ కుమార్ గౌడ్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బంటు జ్ఞానేశ్వర్ మూర నర్సింహారెడ్డి పడమటి మోహన్ రెడ్డి వీరారెడ్డి ఎల్లేష్ గౌడ్ కుండే సుధీంద్ర శ్రీకాంత్ మాధవరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మోత్కుపల్లి మాజీ సర్పంచ్ కే రత్నం చంద్రశేఖర్ రెడ్డి లక్ష్మీపతి యాదవ్ రాజశేఖర్ రెడ్డి రాజమల్లేష్ వెంకటేష్ చిట్టి శోభ శ్రీనివాస్ గౌడ్ మొకిల వెంకటేష్ పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి శివకుమార్ రాజు సాగర్ మధుసూదన్ ప్రవీణ్ హనుమంత రెడ్డి మాధవరెడ్డి కొమురయ్య వైభవ్ తదితరులు పాల్గొన్నారు.



# అడుగడుగున గోతులు తరచుగా ప్రమదాలు

▶▶ ఏళ్ళ తరబడి మరమ్మతులకు నోచుకోని తూంపల్లి రోడ్డు

▶▶ రోడ్డును పట్టించుకునే నాథుడే కరువయ్యాడు



చౌదరిగూడ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26 ) : జిల్లేడు, చౌదరిగూడ మండల పరిధిలోని తూంపల్లి, కొందుర్గు వెళ్ళే బీటి రోడ్డు అడుగడుగున గోతులు పడింది. ప్రతి నిత్యం వాహనదారులు, ద్విచక్రవాహన చోదకుల ప్రయాణం నరకప్రాయంగా మారిందని వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు. ఎన్నో ప్రభుత్వాలు మారుతున్న రోడ్డు మరమ్మత్తులకు నోచుకోవడం లేదు. గత ఆరు సంవత్సరాల క్రితం కొందుర్గు నుండి పరిగి రోడ్డు మలుపు నుంచి తూంపల్లి ద్వారా రావిరాల గ్రామాల వరకు బీటి రోడ్డును నిర్మించారు. అనంతరం రోడ్డు పాడైన చోట మరమ్మత్తులు చేయకపోవడంతో అడుగడుగున గుంతలు పడ్డాయి. ఇంద్రనగర్, తూంపల్లి, శివారులో ఉన్న కంకర మిషిన్లు నుంచి ఓవర్‌లోడ్ టిప్పర్లు వెళ్ళడంతో రోడ్డు పూర్తిగా అద్వానంగా మరింది. పట్టపగలే ద్విచక్ర వాహన దారులు తరచు ప్రమాదాల బారీన పడుతున్నారు. కొందుర్గు నుంచి చౌదరిగూడ మండల కేంద్రంతో పాటు వివిద గ్రామాలకు వెళ్ళేందుకు దూర బారం తగ్గుతుంది. ప్రస్తుతం రోడ్డు బాగ లేకపోవడం వల్ల కొందుర్గు, లాల్‌పహడ్, గ్రామాల వైపు వెళ్ళాల్సి వస్తుంది. రోడ్డు మరమ్మత్తులు చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులకు ఎన్ని సార్లు విన్నవించిన పట్టుంచుకోకపోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు చర్యలు తీసుకుని మరమ్మత్తులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# వీరవనిత చాకలి ఐలమ్మ : సీఎం రేవంత్‌రెడ్డి

**మొదటిపేజీ తరువాయి...** భూమి, భుక్తి కోసం అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. రజకార్లను ఎదిరించిన మహానీయురాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహారులు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే గణేశ్, బొంరాస్‌పేట్ మండలంలోని మెట్లకుంట పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, పార్టీ సీనియర్ నాయకులు అంజిల్‌రెడ్డి, రాజేశ్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, మల్లికార్జున్, వెంకటయ్య, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డికి కొడంగల్ నియోజకవర్గంలో పలు సమస్యలను వివరించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సీఎం సమస్యల పరిష్కారించేందుకు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 129వ జయంతి



కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26): మండల పరిధిలోని బోదునం పల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ 129 జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించిన గ్రామ యువకులు మాట్లాడుతూ... భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోస%శీ% నిజాం నిరంకుశ పాలనపై ఉక్కు పాదం మోపి, ,పీడిత ప్రజల బానిస సంకెళ్లు తెంపి తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కనిక చాకలి ఐలమ్మ అని అన్నారు.జయంతి సందర్భంగా ఆమెకు ఇవే మా జోహార్లు. ఆ ధీరవనిత పోరాట పట్టిమ నేటి మహిళా లోకానికి ఆదర్శం. ఆ మహనీయురాలు అని మాట్లాడినారు. జయంతి సందర్భంగా పాఠశాల ఆవరణలో గల విగ్రహానికి నివాళులర్పించిన పూలమాలలతో జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో పిప్పళ్ళ శేఖర్ విలేజ్ సెక్రటరీ సాయి ప్రసాద్ ఫీల్డ్ ఆఫీసర్ కుమ్మరి నరసింహ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఎన్నం లింగారెడ్డి, ఎన్నం రవీందర్ రెడ్డి, రజక సంఘం నాయకులు చాకలి వెంకటయ్య చాకలి సత్తయ్య మల్లేష్ నరసింహ శ్రీకాంత్ బిజెపి సీనియర్ నాయకులు ఐలయ్య రమేష్ తుడుం పెంటయ్య దోమ మహేష్ దోమ పరశురాములు పిప్పళ్ళ రాములు కోటీశ్వర్ రాధాకృష్ణ లింగం వెంకటేష్ శ్రీకాంత్ మరియు గ్రామ పెద్దలు పాల్గొని జోహార్లు తెలిపారు.

# చాకలి ఐలమ్మ మహిళలందరికీ ఆదర్శం

**- నిరంకుశ , నిజాం నవాబు పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధురాలు - యాచారంలో 129వ ఘనంగా జయంతి వేడుకలు**



యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 26): తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు యాచారంలో రజక సంఘం మండల అధ్యక్షుడు దశరథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం యువజన నాయకుడు మల్రెడ్డి అభిషేక్ రెడ్డి, గురునాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీలు రాచర్ల వెంకటేశ్వర్లు, రమావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్ ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటములు నిజాం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగిన పోరాటంలో ఆమె కీలకమైన పాత్ర పోషించారు. దొరల, పెత్తందారుల, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత. పేదలకు అండగా నిలిచి మహిళలందరికీ ఆదర్శంగా నిలిచారు. విసునూరు దేశముక్కుల వికృతాలకు నిదురించి , ఎర్రజెండా నాయకత్వంలో వేలాది భూములు పంచిన చరిత్ర ఉందని నేతలు గుర్తు చేసుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐలమ్మ గౌరవించి కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి ఆమే పేరు పెట్టింది. ఐలమ్మ మనుమరాలు శ్వేతను మహిళా కమీషన్ సభ్యురాలిగా నియమించడాన్ని స్వాగతం పలుకుతున్న ము.

ఐలమ్మ స్ఫూర్తితో, వారు చూపించిన బాటలో తెలంగాణ బిడ్డలందరూ రాష్ట్ర అభివృద్ధి, సమాజ సేవకు, పేదల సంక్షేమం కోసం కంకణ బద్ధలు కావాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పల్ భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కక్కునూరి అమృత సాగర్, కేసరి, భరత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓను సన్మానించిన గ్రామస్తులు



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 26)ః దోమ మండలం బొంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు వెంకట్‌ను దోమ మండలం ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బొంపల్లి కాంగ్రెస్ పార్టీ పెద్దలు,యువకులు వెంకట్‌ని సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు మాట్లాడుతూ బొంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా ఉంటూ మండలం ఎంఈఓగా కొనసాగడం చాలా సంతోషంగా ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షెఫీ, పాఠశాల ఉపాధ్యాయలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ పెద్దలు నర్సింహ రెడ్డి, చంద్రశేఖర్, రాము, బషీర్,ర మేష్, ఇంతియాజ్, ప్రభు, మహేష్, యాదయ్య, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓకు సన్మానం



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 26)ః టిపిఎస్‌యు టిఎఫ్ దోమ మండల శాఖ ఆధ్వర్యంలో నూతన విద్యాధికారిగా భాధ్యతలు చేపట్టిన ఈ.వెంకట్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా వారికి టీఎస్ యుటిఎఫ్ నాయకులు అభినందనలు తెలుపుతూ మండలంలోని పాఠశాలల యొక్క అభివృద్ధికి విద్య రంగ బలోపేతానికి కృషి చేయాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియ ర్ నాయకులు వసురాం,మల్లేశ్ ,రవి కుమార్, రాములు,పాండురంగా చారి, మేఘ్య, రాములు, రవి, అనంతయ్య,ముత్యప్ప జంగయ్య రాములు, వెంకట్, లక్ష్మణ్, భీమ్లా నాయక్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వయోవృద్ధులను గౌరవించాలి

### • సంక్షేమ శాఖ అధికారి కృష్ణా రెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26)ః అంతర్జాతీయ వయో వృద్ధుల వారోత్సవాలను పురస్కరించుకుని గురువారం జిల్లా , శిశు, దివ్యాంగ, వయో వృద్ధుల సంక్షేమ శాఖ వృద్ధులకు జిల్లాలోని ఈ.సి.ఐ.ఎల్ లోని సాధన వృద్ధాశ్రమములో అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా వృద్ధులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ, వృద్ధులను గౌరవించడమే కాకుండా వారికి అవసరమైన సేవలందించాలని సూచించారు. పాటల పోటీల్లో గెలుపొందిన వృద్ధులకు జిల్లా సమక్షేమాధికారి కృష్ణారెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. వృద్ధులకు ఎలాంటి సమస్యలున్నా ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమములో సి.డి.పి.వో స్వాతి, సాధన సంస్థ కార్యదర్శి మరుసూదన్ రెడ్డి ,డైరెక్టర్ సురేఖ, అంగవాడి టీచర్లు పాల్గొన్నారు.





# అక్రమ నిర్మాణాలకు ఇంటి నెంబర్లు కేటాయించిన పంచాయతీ కార్యదర్శిపై..చర్యలు తీసుకోవాలి

### మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్ శర్మ

కీసర, మేజర్ న్యూస్(సెప్టెంబర్, 26):కీసర పరిధిలోని వివిధ సర్వే నంబర్లలో అక్రమంగా నిర్మించిన ఇంటి నిర్మాణాలకు ఇంటి నెంబర్లు కేటాయించిన పంచాయతీ కార్యదర్శి గంగన్నపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కీసర గ్రామ మాజీ ఉపసర్పంచ్ తటాకం లక్ష్మణ్ శర్మ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ శర్మ విలేకరులతో మాట్లాడుతూ...... కీసర గ్రామ పంచాయతీ పరిధిలోని దాయిర రెవెన్యూ పరిధిలో ఉన్న సర్వే నంబర్లు 196, 198/2 లలో దాదాపు 30 ఇల్లు అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు చేపట్టారని దీనిపై గతంలో చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి విన్నవించడం జరిగిందన్నారు. కీసర గ్రామపంచాయతీ ధమ్మాయిగూడ మున్సిపాలిటీలో విలీనం అవుతున్నదని తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి గంగన్న రాత్రికి రాత్రి ఇట్టి నిర్మాణాలకు ఇంటి నెంబర్లు కేటాయించడంలో అంతర్యం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా ఇంటి నెంబర్లు



కేటాయించి,సొమ్ము చేసుకున్న పంచాయతీ కార్యదర్శి గంగన్న పై చర్యలు తీసుకోవాలని లక్షణశర్మ పేర్కొన్నారు.

ఇట్టి విషయమై డిఎల్‌పి ఓ సాంబిరెడ్డికి ఫిర్యాదు చేయగా తమ పరిధిలో లేదని మున్సిపాలిటీ అధికారులకు తెలుపాలన్నారని అన్నారు. దమ్మెగూడ మున్సిపల్ కమిషనర్ నాగమణిని సంప్రదించగా తమకు పూర్తిస్థాయిలో విలీన ప్రక్రియ కొనసాగలేదని తామేమి చేయలేమని, ఇట్టి విషయంపై జిల్లా ఉన్నతాధికా రులకు విన్నవించుకోవాలని ఆమె సూచన చేశారని పేర్కొన్నారు. ఇట్టి విషయంపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కీసరలో మీడియాతో లక్ష్మన్ శర్మ తెలిపారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు: బాల్ రాజ్

### కీసర ప్రెస్ క్లబ్ సభ్యులతో జిల్లా అధ్యక్షుడు బాలరాజు, ప్రధాన కార్యదర్శి వెంకట్రాంరెడ్డి

కీసర,మేజర్ న్యూస్ సెప్టెంబర్, 26):అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల పట్టాలు ఇప్పించడానికి కృషి చేస్తామని టియుడబ్ల్యూజే (ఐజేయూ) మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాల్ రాజ్ తెలిపారు. గురువారం కీసర ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జూపల్లి మోహన్,ప్రధాన కార్యదర్శి బందెల యాదగిరి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బాలరాజు, వెంకట్ రామ్ రెడ్డి లు విచ్చేసి అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల నుంచి ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తుల స్వీకార ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.,... అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉన్నందున అవకాశం ఉన్నంత మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు లభించేలా తాము పాటు పడతామని వారు తెలిపారు. ఇళ్ల పట్టాలతో పాటు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలపై చర్చించడానికి గాను త్వరలో ముఖ్యమంత్రితో జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందన్నారు. వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న వారు ఈ



అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇళ్ల పట్టాల కోసం తాము సేకరించిన దరఖాస్తులను ప్రెస్ అకాడమీ చైర్మన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. గురువారం దరఖాస్తులు చేయలేని వారు ఈనెల 27 వ తేదీ నాటికి తమ దరఖాస్తు ఫారాలను అన్ని వివరాలతో తమ ప్రాంతాల్లోని జిల్లా కార్యవర్గ సభ్యులకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్ల స్థలాల కోసం యూనియన్ ద్వారా దరఖాస్తు చేసుకునే వారు ఒకవేళ ఏదైనా జర్నలిస్ట్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలలో సభ్యులుగా ఉంటే వాటిని రద్దు చేసుకోవడం మంచిదని సూచించారు. సమావేశంలో కీసర ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతను పాటించాలి



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 26)ః విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తే రోగాలను దూరంగా ఉండవచ్చాని స్వచ్ఛ భారత్ మిషన్ కోఆర్డినేటర్ లక్ష్మి అన్నారు. గురువారం మండల పరిధిలోని గౌతపూర్ ప్రాథమిక పాఠశాల్లో విద్యార్థులకు స్వచ్ఛ భారత్పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులు ఆరో గ్యంగా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రతను పాటించా లన్నారు. అదేవిధంగా గ్రామంలోని ప్రజలు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించుకోవాలని..ఆరుబయట మలవిసర్జన చేయొద్దని గ్రామస్తులను సూచించారు. అనంతరం పంచా యతీ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఆనంద్రావు, పంచాయతీ కార్యదర్శి ఫక్రోజీలు ఉన్నారు.

### అటవీ ప్రాంతాన్ని ఆక్రమించిన వ్యక్తిపై కేసు నమోదు

ధారూర్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26):అటవీ ప్రాంతంలో ఉన్న 16 వెదురు చెట్లను నరికి పొలంలోకి బాట చేసుకున్న రైతుపై కేసు నమోదు చేయాలని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ హేమా గురువారం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.కంపార్ట్మెంట్ నెంబర్ 97 కానుగ ప్లాంటే షన్ వద్ద రాంపూర్ తాండ దగ్గరలో ఉన్న ఫారెస్ట్ భూమిని చూడగా ఫారెస్ట్ చుట్టూ తీసిన కాలువ పూడ్చబడి వుండి 16 వెదురు చెట్లు ధ్వంసంచేసి ఉండడంతో పక్క పొలం పట్టా ధారు అయిన రాంపూర్ గ్రామానికి చెందిన రవీందర్ ను అడగగా నేనే ఆ చెట్లను నరికి ఫారెస్ట్ లోంచి తన పొలంలోకి బాట చేసుకున్నాడని తెలిపారని, ఫారెస్ట్ భూమిలోకి అక్రమంగా వచ్చి 16 వెదురు చెట్లను నరికిన నెనావత్ రవీందర్ పై కేసు నమోదు చేయాలని డిప్యూటీ రేంజ్ ఆఫీ సర్ హేమా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని ఎస్సై వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

### నూతనంగా ఎన్నికైన పిఆర్‌టియు సభ్యులకు సన్మానం



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 26)ః వికారాబాద్ జిల్లా శాఖకు నూతనంగా ఎన్నికైనటువంటి జిల్లా అధ్యక్షులు కడియాల చంద్రశేఖర్ అధ్యక్షులు వెంకట్రాం రెడ్డి , ప్రధాన కార్యదర్శిగా దోమ అమర్నాథ్ పి ఆర్ టి ఏస్ దోమ మండల శాఖ పక్షాన ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆర్. కేశవులు మాట్లాడుతూ అందరూ ఉపాధ్యాయులతో కలిసిపోయి నిరంతరం ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేసే జిల్లా రథసారతులు మరోసారి ఎన్నికవ్వడం శుభపరిణామం అని గుర్తుచేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు సి. చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ సింగ్, రాష్ట్ర బాధ్యులు లల్యానాయక్, గోపాల్, కృష్ణయ్య జిల్లా, మండల బాధ్యులు వేణుగోపాల్,ఎల్లారెడ్డి, వెంకట్ చారి,భీమ్యా నాయక్, సతీష్ కుమార్,వెంకట్ రాములు,నైముద్దీన్,వెంకట్ రెడ్డి, బాలు,సత్యనారాయణ, చైతన్య,శాంత్ కుమార్, ఎల్లప్ప, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, Mohd Habeeb kadir Shaikh S/o abdul kadir shaikh R/o.1-15/F32, Kargil Colony, kodangal-509338, Vikarabad dist, T.S. Changed My Name As Mohammed Habeeb Shaik S/o Abdul kadir Shaikh.

# న్యాయ పోరాటంలో ధర్మానిదే గెలుపు : అందెల శ్రీరాములు

## ప్రజాక్షేత్రంలో ప్రజలే దేవుళ్ళు.. నాడు ప్రజా తీర్పును తుంగలో తొక్కిన సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు 26): మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీల్లో గత నాలుగు సంవత్సరాల క్రితం జరిగినటువంటి మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి అపూర్వమైన మెజారిటీ ప్రజలు ఇచ్చినప్పటికీ మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దొడ్డి దారిన ఈ ప్రాంతానికి సంబంధం లేనటువంటి వ్యక్తుల ఎక్స్ అఫీషియో ఓట్ల ద్వారా చైర్మన్ పదవిని బిఆర్ఎస్ కైవసం చేసుకుంది. దీన్ని సవాల్ చేస్తూ గత నాలుగు సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ న్యాయపోరాటం చేస్తూ వచ్చింది చివరికి కోర్టు ఆర్డర్ ద్వారా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బరిగల హేమలత రాజు గౌడ్‌ని మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ధర్మాసనం ఆదేశించడంతో గురువారం తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారానికి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బరిగల హేమలత రాజు గౌడ్‌ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.మాజీ చైర్మన్ కాంటేకర్ మధుమోహన్ సేవలను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయపోరాటంలో చివరికి ధర్మానిదే ఎప్పటికైనా విజయం ఉంటుందని దీనికి నిదర్శనమే ఈ తీర్పు అని అన్నారు. నాడు సబితా ఇంద్రారెడ్డి రాజ్యాంగ ఉల్లంఘన చేశారని చివరికి అంతిమ విజయం భారతీయ జనతా పార్టీ సాధించిందని తెలియజేశారు. అదేవిధంగా ప్రజా సమస్యలపై మరింత పోరాటం చేయాల్సిన బాధ్యత మాపై ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు శివకుమార్ గౌడ్, రాజమోని రాజు ముదిరాజ్, జాపాల భావన సుధాకర్, బోధ యాదగిరిరెడ్డి, రాగన్నమోని మౌనిక మహేందర్, తూర్పు అనిత జయరాజ్, కొప్పుల పద్మ శివయ్య గౌడ్, బాకీ విలాస్, చింతల స్వరూప రఘుమారెడ్డి, బిజెపి, బీజేవైఎం నాయకులు, పార్టీ అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మాడ్గులలో బిసి మహాధర్నా వాల్ పోస్టర్ ఆవిష్కరణ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 26): కల్వకుర్తి పట్టణంలో ఈనెల 28న నిర్వహించతలపెట్టిన బీసి మహాధర్నా కార్యక్రమానికి సంబంధించి రూపొందించిన వాల్‌పోస్టర్‌ను గురువారం మాడ్గుల మండల కేంద్రంలో బీసి సంఘాల నాయకులు ఆవిష్కరించారు.స్థానిక ప్రధాన కూడలిలోని చాకలి ఐలమ్మ విగ్రహం ఎదుట నిర్వహించిన ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు గౌని లాలయ్యగౌడ్, ఏఎమ్‌సి మాజీ డైరెక్టర్ సి.హెచ్. నిరంజన్‌జీ, తెలంగాణ బ్లాక్ వాయిస్ అధ్యక్షులు గోవిందు శ్రీధర్, బీసి సంఘాల నాయకులు పాల్గొని వాల్‌ఫోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిసి సమగ్ర కులగణన, స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలుచేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న కల్వకుర్తి పట్టణంలో బీసీ మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు మండలంలోని అన్ని గ్రామాల బీసి సంఘాల నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు కొమ్ము శ్రీనివాస్‌యాదవ్, దారమోని గణేష్, చిత్తాపురం అనిల్‌జీ, పల్లెటీ వరుణ్, బద్య, లక్ష్మమ్మ , వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 16వ డివిజన్‌లో సమస్యల పరిష్కారమే ధ్యేయం : కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 26) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 16 వ వార్డులో చేపట్టే అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తున్నామని మున్సిపల్ కార్పోరేషన్ 16 వ వార్డు కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం 16 వ వార్డులోని రఘురాంనగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కాలనీ సభ్యులతో కలిసి కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఈ నిర్మాణ పనులకు రూ.40 లక్షల ఆమోదం లభించిందని తెలిపారు. వార్డులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, పార్కులతో పాటు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి చొరవతో పని చేస్తున్నామన్నారు. ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో వెనుకడుగు వేయకుండా పనిచేస్తున్నామన్నారు. ఈ మేరకు ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులను ఎప్పటికప్పుడు కలిసి అభివృద్ధిపై చర్చిస్తున్నామన్నారు. అంతేకాకుండా వార్డులో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతను కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం



బాలాపూర్, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 26): పలుకూరి సుబ్బలక్ష్మమ్మ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం అమ్మనాల అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అమ్మ హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి ఆధ్వర్యంలో 130 మందికి కూతురు శిరీష, అల్లుడు వేణుగోపాల్, మనవడు,మనుమరాలు మమత, శివకుమార్‌లు పాల్గొని అన్నదానం చేశారు.ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టుగిరి మాట్లాడుతూ... తమ తల్లి మీద ప్రేమతో పదిమందికి సహాయం చేయాలనే సంకల్పంతో అభాగ్యుల ఆకలిని తీర్చిన వారి కూతురికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ పోరాటానికి ఒక స్ఫూర్తి చాకలి ఐలమ్మ

- వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు
- సిఐటియు మండల కన్వీనర్ రాయికంటి గోపాల్



కొందుర్గు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26) : తెలంగాణ పోరటానికి ఒక స్ఫూర్తి వీరనారి చాకలి ఐలమ్మ అని సిఐటియు మండల కన్వీనర్ రాయికంటి గోపాల్ అన్నారు. గురువారం కొందుర్గు మండల కేంద్రం బస్టాండ్ ఆవరణలో చాకలి ఐలమ్మ జయంతి 129 జయంతి సందర్భంగా ఆమే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ... తెలంగాణ రైతాంగ సాయుద పోరాట యోదురాలు చాకలి ఐలమ్మ ఆమే వారసత్వం కోసం ఆమే చేసిన పోరటాలను గుర్తు చేస్తూ జయహో చాకలి ఐలమ్మ అని జోహర్లు పలికారు. అణచివేతకు గురైన బలహీన వర్గాల తిరుగుబాటు తత్వానికి, ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. భూమి కోసం భుక్తికోసం కొంగు బిగించి పోరాటం చేసి భూస్వాములను గజగజ వణుకు పుట్టించిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, అశోక్, శేఖర్, చిన్నస్వామి, శివలింగం, రమేష్, అంజయ్య,ప్రశాంత్, శివ, అంజయ్యలు, పాల్గోన్నారు.

# తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ

## – ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు26) : చాకలి ఐలమ్మ పోరాటం తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీకను నాంది అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఐలమ్మ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌తో కలసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సామాజిక, ఆర్థిక. స్వయం పాలన కోసం సాగిన ఉద్యమంలో ఆమె పోరాటం ఎంతో గొప్పదని అన్నారు. చిట్యాల ఐలమ్మ ఆకాంక్షలకు అనుగుణంగానే 10 ఏళ్ళ బిఆర్ఎస్ పాలన కొనసాగిందని అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం సంక్షేమ పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విదంగా మన రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలతో పథకాలను అమలు చేసిందన్నారు. ప్రజా వ్యతిరేఖ పాలనపై దిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ పోరాటం భవిష్యత్ తరాలకు ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నట్‌రాజ్, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, దేవేందర్ యాదవ్, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎల్‌ఐసి కాలనీ యందు స్వచ్ఛత హి సేవా కార్యక్రమం..



మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 26)ః స్వచ్ఛతహీసేవ కార్యక్రమంలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ ఆద్వర్యంలో 10వ వార్డు ఎల్‌ఐసి కాలనీ యందు ఎల్‌ఐసి పార్కులో వెస్ట్ టూ ఆర్ట్‌ని శుభ్రం చేయడం జరిగింది. అనంతరం 8వ వార్డు అల్కాపూర్ రోడ్ నెంబర్ 30లో మాస్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఈ సంపత్, మున్సిపల్ మేనేజర్‌లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఓపెన్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**• జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 26)ః అక్టోబర్ నేల 3వ తేది నుండి 9వవరకు జిల్లాలో జరిగే ఓపెన్ ఎస్ఎస్‌సి, ఇంటర్ పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ అధికారులకు ఆదేశించారు. గురువారము అదనపు కలెక్టర్ చాంబర్‌లో విద్యాశాఖ మరియు సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో రెండు పరీక్ష సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, పదవతరగతి కి సంబంధించి జడ్ పి ఎచ్ ఎస్ బాలుర స్కూల్ వికారాబాద్ సెంటర్ నందు 166 మంది విద్యారులు, ఇంటర్మీడియట్ కు సంబంధించి జడ్ పి ఎచ్ ఎస్ బాలికల స్కూల్ వికారాబాద్ సెంటర్ నందు 150 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు. ఉదయం 9:30 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుండి 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగు నీరు, మరుగుదొడ్లు ,విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. సెంటర్ల దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయి0చాలన్నారు. పరీక్షలో ఎలాంటి కాపీయింగ్ జరగకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల నిర్వహణకు సూపరింటెండెంట్లు, ఎన్విజిలేటర్లు శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు చేరవేసేందుకు ఆర్టీసీ బస్సులు సిద్ధంగా ఉండాలని, 9 గంటల లోపు అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. అభ్యర్థులు వారి హాల్ టికెట్లు ఆన్లైన్ లో డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష జరిగిన సమయంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకు రాకుడదని, పరీక్షలు పూర్తయ్యే వరకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల దగ్గర ఆశ వర్కర్లు ,ఏఎన్ఎంలు మెడికల్ కిట్స్ తో అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరిక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా రెవిన్యూ, విద్య ,వైద్య, పోలీసు శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఇఓ రేణుక దేవి, సంజీవ్ రెడ్డి ఎస్ఇ ఎలక్ట్రిసిటీ , ఆర్ టి సి మేనేజర్ అరుణ, అబ్దుల్ అఫీజ్ ఎస్ ఐ ,పద్మా రావు,రామ్ రెడ్డి, నాగ మల్లేశ్వర్ రావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్

# ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

**• ఎస్ఐ శ్రీనివాస్**


వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 26)ః వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యం లో వాహనదారులకు సూచించారు. పోలీస్ సిబ్బందితో కలిసి వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్‌తో పాటు ప్రమాదాలు, ఇన్సూరెన్స్‌పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ...రోడ్డుపై నడిపే ప్రతి వాహన దారుడు ఆర్సీ, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. అనుకొని సమయం ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రతి వాహన దారుడు వాహనానికి ముందు, వెనక నెంబర్ ప్లేట్ తప్పని సరిగా ఉండేలా చూసుకోవాలని, ర్యాష్ డ్రైవ్ చేయవద్దన్నారు. ట్రాఫిక్ రూల్స్ కు విరుద్ధంగా వాహనాలు నడిపి ఫైన్స్ ఉన్న వాహనదారులు సైతం సకాలంలో ఫైన్ లు చెల్లించాలని, ఇప్పుడు పోలీసులు ఎక్కడా వాహనదారుల వద్ద డబ్బులు వసూళ్లు చేయడంలేదని, కేవలం సరైన పత్రాలు, పెండింగ్ చాలాన్స్ మాత్రమే చూస్తున్నారని వాహనదారులు అపోహలకు పోయి పోలీసులు వాహనాలను చెక్ చేస్తున్న సమయంలో స్పీడ్ గా వెళ్లే ప్రయత్నం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేష్, సిబ్బంది శ్రీనివాస్, క్రిష్ణ ఉన్నారు.

# కేసుల్లో ఉన్నవారు రాజీ పడండి.. రాజ మార్గంకు శ్రీకారం చుట్టండి

**• రాజీ మార్గమే... రాజ మార్గం**

**• లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి**

**• తాండూరు డిఎస్‌పి బాల కృష్ణ రెడ్డి వెల్లడి**

తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26)ః రాజీ మార్గమే రాజమార్గం అని వివిధ కేసుల్లో ఉన్న తమ తమ కేసులను రాజీ చేసుకోవడం ఉత్తమం అని తాండూరు డివిజన్ పోలీస్ అధికారి (డిఎస్‌పి ) బాల కృష్ణ రెడ్డి పేర్కొన్నారు. జాతీయ లోక్ అదాలత్ రేపు శనివారం నాడు ఉన్నదని కోర్టులల్లో జరిగే ఈ లోక్ అదాలత్ లో వివిధ కేసులను రెండు వర్గాల వారు రాజీ పడవచ్చు నని ఆయన అన్నారు. న్యా య వ్యవస్థ అధికారుల ఆధ్వర్యంలో రాజీ చేయడం జరుగుతుంది అని అన్నారు. పెండింగ్ ఉన్న సివిల్ కేసులు, రోడ్డు ప్రమాదల కేసులు, చెక్ బోన్స్, కుటుంబ తాగదలు, వివాదాలు, రాజీ పడే క్రిమినల్ కేసులను కూడా పరిస్కారం చేసుకోవ చ్చునని అన్నారు. అతి తొందర పాటుతో గొడవలు కేసులు చేసుకొని ఆర్థికంగా నష్ట పోవడం, సమయం వృధా చేయడం కన్నా రాజీ పడి దర్జాగా ఉండడం ఎంతో శ్రేయ స్కారం అని బాల కృష్ణ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు డివిజన్ పోలీస్ పరిధిలో ఐదు పోలీస్ స్టేషన్‌లు ఉన్నాయని అన్నారు. ఇందులో తాండూరు టౌన్ తో పాటు రూరల్ పరిధిలో కరణ్ కోట్, పెద్దేముల్, యాలాల, బషీరాబాద్, లు ఉన్నాయని చెప్పారు ఇప్పటికే ఆయా పోలీస్ స్టేషన్‌ల అధికారులు కేసుల పై ప్రత్యేక దృష్టిపెట్టి రాజీ మార్గానికి అండగా ఉన్నారని అన్నారు ఇప్పటికే నాలుగు ఐదు రోజుల నుండి దాదాపుగా యాభై కేసులు రాజీ అయ్యాయి అని, లోక్ అదాలత్‌లో మరో నలభై నుండి యాభై వరకు రాజీ జరిగే మార్గం ఉందని చెప్పారు ప్రతి ఒక్కరు ఈ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి అని తాండూరు డిఎస్‌పి బాల కృష్ణ రెడ్డి కోరారు.



# బతుకమ్మ చీరలు రిటర్న్...



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26): గత ప్రభుత్వం పేదలకు దసరా కానుకగా ఇచ్చిన బతుకమ్మ చీరలను అధికారు లు తిరిగి రిటర్న్ పంపిస్తున్నారు.గురువారం వికారాబాద్ జిల్లా పుడూరు ఎంపీ డీవో ఆఫీస్ నుంచి తిరిగి పంపిస్తున్న దృశ్యం.



# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**• మండల యువజన సంఘాల సమైక్య**

చౌడాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26)ః చౌడాపూర్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు మండల యువజన సంఘాల సమైక్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. చాకలి ఐలమ్మ జయంతి జ్ఞాపకార్థంగా మంగళవారం రోజు మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించిని దానిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్ కప్ శాలువాతో సన్మానించడం జరిగింది.క్విజ్ పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ బహుమతులే కాకుండా నోట్ బుక్స్,పెన్నులు ఎంఈఓ రామచంద్రయ్య, హబీబ్ అహ్మద్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి నాంది, ఉద్యమకారిణి, వీరవనిత వీరనారి చాకలి ఐలమ్మ అని తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత,సామాజిక ఆధునిక పరిమాణానికి స్త్రీ ధైర్యశాలిగా వెలిసిన వ్యక్తిగా గుర్తింపు నుంచి 2022 నుండి తెలంగాణ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించాలని సూచించడం జరిగిందన్నారు.


ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్, ఉమాపతి రెడ్డి, చాకలి యాదయ్య, బి.వెంకటేష్, సత్తయ్య, రాములు, ఎరుకలి యాదయ్య, కృష్ణయ్య, తొంబ చిన్నయ్య, మణికంఠ ,గోపాల్ నాయక్, దామోదర్ రెడ్డి, సలీం, యాదయ్య, పాఠశాల చైర్మన్ అలవేలు, చందు, నర్సింలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**• కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ కుమార్**

చౌడాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలో భాగంగా మహిళాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్ అన్నాడు.పరిగి శాసనసభ్యులు డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం గురువారం చౌడాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ కమిటీ అధ్యక్షులు చెవ్వ యాదయ్య ఆధ్వర్యంలో లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... గత 10 ఏళ్లు బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పేదలకు వరిగిందేంలేదన్నారు.ఇప్పుడున్న ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు ఇండ్లు,రేషన్ కార్డులు,ఇవ్వనున్నట్లు అందుకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారనీ అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలలో భాగంగా ఇప్పటికే గృహలక్ష్మి పథకం కింద ఉచిత కరెంట్,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,2 లక్షల రైతు రుణమాఫీ,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఇస్తూనే ప్రతి హామీని పక్కగా సీఎం రేవంత్ రెడ్డి నెరవేరుస్తున్నారని అన్నారు. అతి త్వరలోనే ప్రతి ఒక్కరి కుటుంబానికి డిజిటల్ రేషన్ కార్డులు,రేషన్ కార్డులు ఇచ్చేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ ప్రభులు,గ్రామ పంచాయితీ కార్యదర్శి రాజిరెడ్డి, ఉమ్మడి కుల్కచర్ల మండలల పిఎసి ఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్,వెంకటయ్య గౌడ్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అలవేలు, చౌడాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్,మండల సీనియర్ నాయకులు తొంబ చెన్నయ్య, బన్సీలాల్, బోర్ర శ్రీను, కావాలి గోపాల్, బొర్ర రమేష్, బాల్ రాజు,మణికంఠ నర్సింలు, శరత్ తదితరులు పాల్గొన్నారు.



# నర్సరిని తొలగించాలని ఎంపిడివోకు వినతిపత్రం అందజేసిన విద్యార్థులు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26)ః మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ స స్కూల్ ఆవరణలో ఉన్నా నర్సరిని వెంటనే తొలగించాలని ఎంపిడివో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. క్రీడాలకు గ్రౌండ్ సరిపోవడం లేదు వెంటనే నర్సరీ కాళీ చేసి క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చెయ్యాలని విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో కుర్మనీ కృష్ణ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

## ★జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 26): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి కొనియాడారు. వీరనారీ చాకలి ఐలమ్మ 129 వ జయంతిని పురస్కరించుకుని గురువారం కందుకూరు మండల కేంద్రంలో జడ్పీటీసీ, కాంగ్రెస్ నాయకులు ఐలమ్మ చిత్రపటానినికి పూలమాలలు వేసి జయంతిని నిర్వహించారు. ఈసందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ... భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తికోసం జ్వలించిన నిప్పుకణిక ఐలమ్మ అని గుర్తు చేశారు. తొలి భూపోరాటానికి నాంధి పలికిన వీరమాత, తెలంగాణ తెగువకు చిరునామగా నిలిచిన వీరవనిత అన్నారు. మహిళా లోకానికి స్ఫూర్తి ప్రధాత, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతిక చాకలి ఐలమ్మ అని కోనియాడారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాణప్రతాప్‌రెడ్డి, సీనియర్ నాయకులు డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, మండల ఉపాధ్యక్షుడు సయ్యద్ అజీజ్, సబావత్ లచ్చానాయక్, జి.ప్రశాంత్‌కుమార్, సురసాని రామ్‌రెడ్డి, కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, ఎగ్గిడి జగదీష్. గుంద్ర సుధాకర్‌రెడ్డి, సురసాని గోపాల్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



★ రజకాభివృద్ధి సంస్థ రంగారెడ్డి జిల్లా ప్రధానకార్యదర్శి సోమరాజు వెంకటేష్ ఆధ్వర్యంలో నేదునూరులో చాక లి ఐలమ్మ 129 వ జయంతిని ఘనంగా నిర్వహించారు, కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, రూప్‌చందర్, ఉన్ని వెంకటయ్య, గంగుల కృష్ణారెడ్డి, ఎండీ అప్జల్ బేగ్, శ్రీనివాస్, నర్సింహ, రవీందర్ గౌడ్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వరుణ్ కుమార్ పాల్గొన్నారు. ★కందుకూరు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు అక్కెనపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 129 జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి వెంకటేష్, ప్రధానకార్యదర్శి మొగిల్ల కిషన్,కార్యదర్శి రావుల గణేష్, నరేష్,వెంకటేష్, బాల్‌రాజ్,సత్తయ్య, జనార్ధన్, ఎగ్గిడి సత్తయ్య, మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి, కుమార్, సుధాకర్,బాల్‌రాజ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్,జి.సత్తయ్య, శ్రీశైలం, చింటు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ మ్యాన్ హోల్ సమస్యకు శాశ్వత పరిష్కారం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26):శ్రీరామ కాలనీలో డ్రైనేజీ మ్యాన్ హోల్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని 18 వ వార్డు కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ అన్నారు. గత వారం రోజులుగా కురిసిన వర్షానికి జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ బస్ స్టాప్ వద్ద డ్రైనేజీ మ్యాన్ హోల్ కృంగిపోయి మురుగునీరు రోడ్డుపై పారింది. దీంతో స్థానిక ప్రజలు నాన ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ లక్ష్మీనారాయణ మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి సహకారంతో గురువారం మున్సిపల్ సిబ్బందితో కృంగిన డ్రైనేజీ మ్యాన్ హోల్ సమస్యకు మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కౌన్సిలర్ లక్ష్మీనారాయణకు ధన్యవాదాలు తెలిపారు.

# నడిరోడ్డులో బైక్ పై రొమాన్స్ చేసిన ప్రేమికులు అరెస్ట్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26):పహాడీ షరీఫ్ లో ఈనెల 22న నడిరోడ్డులో బైక్ పై వెళ్తూ ఓ ప్రేమ జంట ముద్దులతో అసభ్యకరంగా ప్రవర్తించి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించారు. దీంతో సమాచారం అందుకున్న బాలాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి ఇద్దరు ప్రేమ జంటలను గురువారం అరెస్టు చేశారు. 1) ఎండి వాసిఫ్ హర్షద్ ప్రైవేట్ ఉద్యోగి, గచ్చిబౌలి రాడిసన్ హోటల్ సమీపంలో పీజీ హాస్టల్ లో ఉంటున్న పశ్చిమబెంగాల్,కోల్ కత్తాకు చెందిన భాను2) అన్నపూర్ణ శర్మ ప్రైవేట్ ఉద్యోగి, రంగారెడ్డి జిల్లా అంజయ్య నగర్ గచ్చిబౌలి మహిళ పీజీ హాస్టల్ లో ఉంటున్న పశ్చిమబెంగాల్ కోల్ కత్తాకు చెందిన ప్రశాంతిగా గుర్తించారు. గురువారం బాలాపూర్ పోలీసులు ఆ ప్రేమ జంటలను అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.

# ఇర్విన్ గ్రామీణ వికాస్ బ్యాంకుకు మేనేజర్‌ను కేటాయించరా..!

**▶▶ ఏపిజివిబికి 13 జి.పిల పరిధిలోని 30 గ్రామాలు, తాండాలకు చెందిన 6500 మంది ఖాతాదారులు ▶▶ బ్రాంచ్ మేనేజర్ లేక ఇబ్బందుల్లో ఖాతాదారులు, స్థంభిస్తున్న పంట రుణాల రెన్యూవల్స్ ▶▶ బ్యాంకుకు కొత్తమేనేజర్‌ను కేటాయించకపోతే బ్యాంకుముందు ఆందోళన చేస్తామంటున్న ఖాతాదారులు**





బ్రాంచ్ మేనేజర్ లేక ఖాతాదారుల ఇబ్బందికి కారణమైన ఇర్విన్ గ్రామీణ వికాస్ బ్యాంకు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 26): మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకులో బ్రాంచ్ మేనేజర్ లేక ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన మేనేజర్ ఈ యేడాది జూన్‌లో బదిలీపై కల్వకుర్తి బ్రాంచ్‌కు వెళ్ళగా ఆయన స్థానంలో అధికారులు కొత్త మేనేజర్‌ను కేటాయించకపోవడంతో ఫీల్డ్ ఆఫీసరే అన్ని తానై చూసుకుంటున్నప్పటికి బ్యాంకు పరిధిలోని 13 గ్రామపంచాయతిలకు చెందిన సుమారు 30 శివారు గ్రామాలు, తాండాల 6500మంది ఖాతాదారులకు సేవలందించడంలో తీవ్ర జాప్యం, తాత్సారం జరుగుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఈ బ్యాంకులో మేనేజర్ లేకపోవడంతో ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసిన 2లక్షల రూపాయలలోపు పంట రుణాల మాఫీ పొందిన రైతులు తిరిగి కొత్త రుణాలు పొందడానికి పనులు మానుకొని రోజుల తరబడి బ్యాంకు చుట్టూ తిరుగాల్సి వస్తున్నట్లు పలువురు ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకు సేవల నిమిత్తం మండల పరిధిలోని అందుగుల, కూభ్యతాండ, చీన్యతాండ, మన్యతాండ, అంతంపేట, నర్సంపల్లి, గిరికొత్తపల్లి, రాందుగ్యాల, ఉమ్మడి కలకొండ గ్రామపంచాయతి పరిధిలోని వివిధ గ్రామాలు, తాండాలకు చెందిన ఖాతాదారులు, రైతులు పలు తాండాల నుండి ఇర్విన్‌కు సరైన రహదారులు లేకపోవడంతో అనేక వ్యయప్రయాసల మధ్య బ్యాంకు వద్దకు చేరుకుంటున్నా బ్రాంచ్ మేనేజర్ లేకపోవడంతో తమకు సకాలంలో సేవలు అందడం లేదని ఖాతాదారులు వాపోతున్నారు.

**మేనేజర్‌ను కేటాయించకుంటే ఖాతాదారులతో బ్యాంకు ముందు ధర్నా**
**రాజమోని పుష్పలతజంగయ్యాయాదవ్ - మాజీ సర్పంచ్, ఇర్విన్**



వేలాది మంది ఖాతాదారులు కలిగి వున్న ఇర్విన్ గ్రామీణ వికాస్ బ్యాంకుకు మేనేజర్‌ను కేటాయించడంలో ఏపిజివిబి అధికారులు ఉదాసీనత చూపుతున్నారు. ఇక్కడ పనిచేసిన మేనేజర్ బదిలీపై వెళ్ళి 3నెలలు కావస్తున్నా నేటికి కొత్త మేనేజర్‌ను కేటాయించకపోతే బ్యాంకు సేవల కొరకు ఖాతాదారులు పడుతున్న ఇబ్బందులు అధికారులు ఎందుకు గుర్తించడం లేదో అర్ధం కావడం లేదు. మారుమూల గిరిజన తాండాలు,గ్రామాల రైతులు, మహిళలు, ఖాతాదారులు తమ తమ పనులు మానుకొని నిత్యం బ్యాంకుకు వస్తున్నప్పటికి మేనేజర్ లేకపోవడంతో తీవ్ర బ్బందులకు గురవుతున్నారు. వెంటనే ఇర్విన్ గ్రామీణ వకాస్ బ్యాంకుకు కొత్త మేనేజర్‌ను కేటాయించకపోతే ఖాతాదారులు, స్థానిక యువజన సంఘాలు, అన్ని రాజకీయపార్టీల నాయకులతో కలిసి బ్యాంకు ముందు ధర్నా చేపడ్తాం.

# పారిశుధ్య కార్మికులకు ఉచిత ఆరోగ్య శిభిరం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 26): గ్రామాలలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పారిశుధ్యకార్మికుల సేవలు అభినందనీయం. " స్వచ్ఛతా హీ సేవా " కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని కొత్తగూడ గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు బిపీ,షుగర్, డెంగ్యూ వంటి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి,సీహెచో రవిందర్,సూపర్‌వైజర్లు అర్చన, రాఘవేందర్,ఆశాలు అనిత, యాదమ్మ, రేణుక, ప్రేమలత, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# కడ్తాల్‌లో వీరనారీ చాకలి ఐలమ్మకు ఘన నివాళి

## ★పాల్గొన్న తాజా మాజీ సర్పంచ్ ఎల్.ఎన్.రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 26): తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారీ చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని గురువారం కడ్తాల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక హైద్రాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారి పక్కన చాకలి ఐలమ్మ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు మిఠాయిలు, పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా లక్ష్మినర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ రజాకార్ల అణిచివేతలు, అఘాయిత్యాలకు ఎదురొడ్డి పోరుసల్పిన వీరనారీ చాకలి



ఐలమ్మ అని కొనియాడారు. 2022 సంవత్సరం నుండి తెలంగాణ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందని ఎల్.ఎన్.రెడ్డి వివరించారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జీవితచరిత్రను పాఠ్యపుస్తకాలలో పొందుపర్చి భావితరాలకు ఆదర్శప్రాయంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, మాజీ వార్డుసభ్యులు మహేష్ , నాయకులు నర్సింహ్మ, బాల్‌రాజు, కరుణాకర్, వెంకటేష్, కృష్ణయ్య, శేఖర్, మహేష్, వేణు, శ్రీశైలం, సురేష్, టిల్లు, మహిళలు , వృద్ధులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు పని భారం తగ్గిస్తాం

● పీర్జాదిగూడ నగర మేయర్ అమర్ సింగ్



సమావేశంలో అవగహన కల్పిస్తున్న ప్రతినిధులు.

మేడిపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26)ః పెరుగుతున్న జనాభా దృష్ట్యా పారిశుధ్య కార్మికులకు పనిభారం తగ్గించి యంత్రాల ద్వారా పారిశుధ్ద్య నిర్వహణకు సమయత్తమౌవుతునట్లు పీర్జాదిగూడ నగర మేయర్ అమర్ సింగ్ పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో కెఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ యంత్రికృత పారిశుధ్ద్య నిర్వహణపై గురువారం అవగహన పదస్సు నిర్వహించారు. ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ స్మితాసింగ్, మిథునా కుమార్ కార్మికులకు అవగహన కల్పించారు. ఈ సందర్భంగా మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ... కార్మికులకు శ్రమ, ఒత్తిడి, పని భారం తగ్గించి వారి ఆరోగ్య పరిరక్షణ ఉద్దేశ్యంతో స్వచ్ఛ భారత్ మిషన్– ఆర్బన్ 2.0 కింద పారిశుధ్ద్య పనులు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు మేయర్ అమర్ సింగ్ పేర్కొన్నారు. అనంతరం ఎం కన్వేషన్లో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులతో గురువారం మేడిపల్లి ఎంకన్వేన్షన్ హాల్లో అవగహన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మేయర్ అమర్ సింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం విధివిధానా లు తదితర అంశాలపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ యంపల్ల అనంత రెడ్డి,కమిషనర్ త్రీలేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.




# వీరనారి చాకలి ఐలమ్మ



కోటపల్లిలో ఐలమ్మ జయంతిలో పాల్గొన్న నాయకులు రజక సంఘం సభ్యులు

కోటపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26)ః వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలని, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని కోటపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంజయ్య, మాజీ ఛైర్మన్ ఉప్పరి మహేందర్ లు అన్నారు. గురువారం కోటపల్లి మండల కేంద్రంలోని శివాలయం వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి, ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆ కాలంలోనే.. తన హక్కుల సాధన కోసం న్యాయస్థానాల్లో చట్టపరమైన పోరాటం చేసిన ప్రజాస్వామిక వాది ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మాజీ మత్స్యశాఖ అధ్యక్షులు బందెయ్య, అశోక్, విట్టల్ గౌడ్, చిట్టెంపల్లి సుదర్శన్, లక్ష్మీనారాయణ, దినేష్ కుమార్, బక్కప్ప, చాకలి రమేష్,చాకలి గోపాల్, శ్రీనివాస్, నర్సింలు, రాములు తదితరులు ఉన్నారు.

# జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన డీఎఫ్ఓ జ్ఞానేశ్వర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26)ః వికారాబాద్ జిల్లా జడ్జి సున్నం శ్రీనివాస్ రెడ్డిని గురువారం వికారాబాద్ జిల్లా అటవీ శాఖ అధికారి (డిఎఫ్ఓ) జ్ఞానేశ్వర్ మర్యాద పూర్వకంగా కలిశారు.

# మత్తుకు చిత్తూ అవుతున్న యువత

మాజీ సర్పంచ్ తలారి అజయ్ కుమార్



నవాబ్‌పేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 26)ః నవాబ్‌పేట్ మండలంలోని అక్నాపూర్ గ్రామాలలో బెల్ట్ షాపుల మద్యం దందా జోరుగా సాగుతోందని అక్రమ మద్యం వ్యాపారం, బెల్ట్ షాపులుపై నిఘా పెట్టాల్సిన అధికారులు బెల్ట్‌షాపుల నిర్వాహకులతో సంబంధాలు పెట్టుకున్నారని మాజీ సర్పంచ్ తలారి అజయ్ కుమార్ అన్నారు. తనిఖీలు చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు ముడుపులు తీసుకుని మౌనంగా ఉంటున్నారని గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. గ్రామంలోని పేదకుటుంబాలలో యువకులు వయసుతో సంబంధం లేకుండా మద్యానికి బానిస అవుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. మద్యానికి బానిసై యువకులు చిన్న కూలి కుటుంబాల జీవితాలు నాశనం అవుతున్నాయని, సంబంధిత అధికారులు బెల్ట్ షాపులపై కఠినంగా చర్యలు తీసుకొని గ్రామంలో బెల్ట్ షాపు లేకుండా చేయాలని కోరినారు.

# తాండూరు సబ్ కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ నేత శ్రీనివాస్ రెడ్డి

● మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీనివాస్ రెడ్డి



తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26)ః కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మరియు ఆర్ బి ఓ ఎల్ ప్యాక్టరీ యజమాని ఐన బి. శ్రీనివాస్ రెడ్డి గురువారం నాడు తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ ను కలిశారు తాండూరు టౌన్ లో ఉన్న సబ్ కలెక్టర్ కార్యాలయానికి శ్రీనివాస్ రెడ్డి వెళ్లి సబ్ కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాము అందజేశారు తాండూరు ప్రాంతం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాం అని శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# రేషన్ డీలర్‌పై విచారణ చేసి రిపోర్ట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారిపై చర్యలు తీసుకోవాలి

● కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య



యాలాల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26)ః మండల తహసీల్దార్ కార్యాలయం ముందు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీస్ ఆధ్వర్యంలో అన్నసాగర్ గ్రామంలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న రేషన్ డీలర్‌ని తొలగించాలని నిరసన వ్యక్తం చేసి,మండల తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ అన్నాసాగర్ గ్రామంలో గత 3 ఏండ్లు నుండి గ్రామంలో 62 మంది లబ్ధిదారులు కొంత మంది చనిపోయినారు,కొంత మంది మహిళలు పెల్లి అయినవారు ఉన్నారు. 'వీరి పేర్లు తహసీల్దార్ కార్యాలయంలో తొలగించడం జరిగింది రేషన్ డీలర్ చెప్పుతున్నారు. తీరా ఆన్ లైన్ లో చుస్తే వీరి పేర్లు ఇంకా ఈఖిఅ కార్డులో చూపిస్తున్నవి. ఈ విదంగా వెరీ పేర్ల పై వచ్చిన కోట బియ్యన్ని రేషన్ డీలర్ అవినీతికి పాల్పడుతున్నారని అన్నారు,తక్షణమే అన్నసాగర్ రేషన్ డీలర్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వంన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నసాగర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన డాక్టర్ సంపత్ కుమార్

● పేదలకు అండగా ఉంటున్నా... డాక్టర్ సంపత్



తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26)ః సేవా భావంతో ముందుకు సాగుతూ, మానవత దృక్పతంతో ఆర్థిక సహాయం చేయడంలో ఎంతో ముందు ఉంటున్న తాండూరుకు చెందిన ప్రముఖ డాక్టర్, మరియు కాంగ్రెస్ పార్టీసీనియర్ నేత డాక్టర్ సంపత్ కుమార్ ఆర్థిక సహాయం అందజేశారు. తాండూరు సెగ్మెంట్ పెద్దే ముల్ మండలంలోని హన్మాపూర్ గ్రామానికి చెందిన పంజు గుల హన్మప్ప ఇటీవల మృతి చెందారు. ఈ విషయం ను తమ ట్రస్ట్ ప్రతినిధులకు తెలుపడంతో వెంటనే గురువారం నాడు మూడు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించా రు. ఇందుకు గాను మృతుని కుమారులు చంద్రప్ప, గోపాల్ డాక్టర్ సంపత్ కు మార్‌కు ధన్యవాదములు తెలిపారు ఈ ప్రోగ్రాంలో గ్రామానికి చెందిన నేతలు లొంకా వెంకట్, లొంకా రాములు, పంజు గుల శ్రీనివాస్, మ్యాతారి రవి, ఉన్నారు.

# ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు

● వేడుకల్లో పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి



తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26)ః తాండూరు పట్టణంలో గురువారం నాడు వీర వనిత మహిళ లోకానికి స్ఫూర్తి నిచ్చిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంకు వెళ్లే దారిలో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ... ఐలమ్మ చేసిన సేవలు, త్యాగాలను కొనియాడారు మహిళ లోకానికి ఆమె ఆదర్శం అని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మరియు ఆర్‌బిఓ ఎల్ ప్యాక్టరీ యజమాని బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చెర్మన్ స్వప్న, మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, కౌన్సిలర్ సోమశేఖర్, బీసీ సంఘం రాష్ట్ర నేత రాజ్ కుమార్, తో పాటు పలువురు రజక సంఘం నేతలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో కూడా చాకలి ఐలమ్మ వేడుకలు అధికారులు జరిపారు. సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ ఐలమ్మ ఫోటో కు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

# ఎంఈఓ రామచంద్రయ్యను సన్మానించిన బీజేపీ నేతలు



చౌడాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26)ః చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న రాంచెంద్రయ్య చౌడాపూర్ మండల విద్యాధికారిగా నియమితులైన సందర్భంగా మందిపాల్ పాఠశాల ఆవరణలో బీజేపీ పార్టీ నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..మందిపల్ పాఠశాలకు గ్రామానికి ఎంతో అరుదైన గౌరవం దక్కిందాన్నారు. గ్రామస్తులంత సంతోషించాల్సిన విషయం అని గ్రామ బీజేపీ పార్టీ నాయకులు, యువజన సంఘాల నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం, మందిపల్ బిజెపి నాయకులు బాల్ రాజ్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, నరేష్ కుమార్ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, మహేష్ కుమార్, గణేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ 129వ జయంతి



జయంతి కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు



చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 26)ః చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు అని ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశము హాలు నందు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సమస్తలు) సుదీర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని, తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. వీర నారీ చాకలి ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో అదనపు కల్లెక్టర్ (ఏసిఎల్‌బి) సుదీర్, బిసి సంక్షేమ అధికారి ఉపేందర్, వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, డిపిఆర్ఓ చెన్నమ్మ, సివిల్ సప్లయ్ అధికారి మోహన్ బాబు, ఇఇపిఆర్ ఉమేష్ కుమార్, కల్లెక్ట్రేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ గురించి తెలుసుకోవడానికి వెళ్తే రైతులను అరెస్టు చేస్తారా..

● మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



నవాబ్‌పేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 26)ః రైతు రుణమాఫీ విషయమై ప్రజాభవన్ కు తెలుసుకోవడానికి వెళ్తే రైతులను ఇబ్బందులకు గురి చేస్తారా అని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మెతుకు ఆనందల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నారేగూడ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నారెగుడా గ్రామంలోని బ్యాంకులో 750లబ్ధి దారులు ఉండగా 40 శాతం మందికి మాత్రమే రుణం మాఫీ అయ్యిందని తెలిపారు. అంతప్ప గూడ, గంగ్యాడ,నారెగుడా, పూలపల్లి, అక్నాపూర్ గ్రామాలకు చెందిన రైతులు ఉపాధి హామీ పని డబ్బులు రైతుబంధు రైతు బీమాకు సంబంధించిన అన్ని ఈ బ్యాంకు ఖాతాలలోనే గతంలో పడేవి కానీ ఈ రుణమాఫీ డబ్బులు మాత్రమే రావడం లేదని బ్యాంకు అధికారులను నిలదీశారు. నారే గూడ గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు రాక గ్రామస్తులు గత నెల రోజులుగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. విద్యుత్ సమస్య కూడా రోజుకు పదిసార్లు పోవడము రావడం జరుగుతుందని ఈ విషయమై అధికారులకు ఫోన్ స్పందించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలకు అంతటికి కారణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని గతంలో బిఆర్ఎస్ పాలనలో ఇలాంటి సమస్యలు లేవని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. అదేవిధంగా సబిత ఇంద్ర రెడ్డి కేటీఆర్‌తో ఫోన్లో రైతులను మాట్లాడించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నారే గూడ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు అడగక గ్రామానికి చెందిన ఒక గ్రామస్తుడు మీ ఊరికి మాజీ మంత్రి గ్రామానికి బస్సు సౌకర్యం లేదని నిలదీశారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు దయాకర్ రెడ్డి, శాంతి కుమార్, మాజీ ఎంపిటిసి విజయ్. సయ్యద్ గౌస్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ జిల్లా పరిషత్ వైస్మాజీ ఎంపీపీ చంద్రకళ, చైర్మన్ విజయ్ కుమార్, చేవెళ్ల, మొయినాబాద్, వికారాబాద్, శంకర్పల్లి టిఆర్ఎస్ నాయకులు, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి పర్యటన సందర్భంగా నల్సార్‌లో ముమ్మర ఏర్పాట్లు

● ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ రామ కృష్ణ





జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 26)ః నల్సార్ యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా గౌరవ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచ్చేయుచున్న సందర్భంగా ఇంటలిజెన్స్ సెక్యూరిటి వింగ్ ఎస్.పి రామకృష్ణ నల్సార్ యూనివర్సిటిలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రామకృష్ణ సంబంధిత శాఖల అధికారులకు అవసరమైన సూచనలు అందించారు. ఈ నెల 28న నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవానికి భారత రాష్ట్రపతి విచ్చేయున్న సందర్భాన్ని పురస్కరించుకొని, నల్సార్ యూనివర్సిటి లో నిర్వహిస్తున్న ఏర్పాట్లను డిసిపి కోటిరెడ్డితో కలసి ఇంటలిజెన్స్ సెక్యూరిటి వింగ్ ఎస్.పి రామకృష్ణ పర్యవేక్షించారు. సంబంధిత శాఖల అధికారులు నిర్వహిస్తున్న పనులను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు తెలియజేసారు. రోడ్ల మరమ్మత్తులు, రెడ్ కార్పెట్లు, నిరంతరాయ విద్యుత్తు, పుష్పలంకారణ, వైద్య శిబిరాలు, అంబులెన్సు, సీటింగ్, మొబైల్ టాయిలెట్స్, పాసులు వంటి ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేస్తుకుంటూ సకాలంలో పనులు పూర్తి చేయాలని ఎస్.పి. తెలిపారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, శామీర్ పేట్ తహాసీల్దారు యాదగిరిరెడ్డి, అర్ అండ్ బి, పోలీసు, వైద్య, విద్యుత్తు, పర్యాటక శాఖల, పౌర సంబంధాలు, అధికారులు పాల్గొన్నారు.

# చేపల పెంపకంపై అవగాహన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 26)ః రాజేంద్రనగర్‌లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమానికి మేడ్చల్, కొత్తగూడెం జిల్లాల నుండి మత్స్యకారులు హాజరయ్యారు. గురువారం వారు జిల్లాలోని కీసర మండలం బోగారం గ్రామానికి మిశ్రమ చేపల పెంపకం గురించి తెలుసుకునేందుకు ఎక్స్‌పోజర్ సందర్శనకు వచ్చారు. జిల్లా మత్స్య శాఖ అధికారిని పూర్ణిమా సింగ్ వారికి మిశ్రమ చేపల పెంపకం గురించి వివరించారు.

# ఐలమ్మ పోరాట యోధురాలు

● చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 26) ః తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన యోధురాలు చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని ఆమె విగ్రహానికి ఎమ్మెల్యే కాలె యాదయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తికి ప్రతీక, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆమె చూపిన తెగువ అందరికి ఆదర్శమని తెలిపారు. రాష్ట్ర సాధన పోరాటంలో నిత్య స్మరణీయురాలు చిట్యాల ఐలమ్మ అని అన్నారు. బహుజనులు పెద్ద ఎత్తున్న ఉద్యమంలో భాగస్వామ్యం కావడంలో ఆమె స్ఫూర్తిదాయకమన్నారు. ఉద్యమ పోరాటంలో మహిళల పాత్ర అసమానమైనదని చాటి చెప్పిన యోధురాలు ఐలమ్మ అని అన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల ఏఎంసీ చైర్మెన్ పెంటయ్యగౌడ్, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, కృష్ణారెడ్డి, పడాల రాములు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, రజక సంఘం సభ్యులు, నాయకులు తదితరులు ఉన్నారు.

# గుంతలతో రోడ్లు... ప్రయాణం ఎలా సార్లు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26):బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామం 11వ డివిజన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం సిసి రోడ్డు మధ్యలో గుంతలు తొవ్వారు. డ్రైనేజీ పనులు పూర్తయ్యాయి కానీ రోడ్డును గుంతలతో అలాగే వదిలేశారు. దీంతో వర్షానికి రోడ్లు గుంతలుగా మారి ప్రయాణానికి ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. రోడ్లు గుంతలుగా మారడంతో పాదాచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతూ ఈ రోడ్ల వెంబడి ఎలా ప్రయాణం చేయాలి సార్లు అని ప్రశ్నిస్తున్నారు. స్థానిక కార్పొరేటర్, అధికారులు పట్టించుకోని రోడ్డు సమస్యను పరిష్కరించాలని మామిడిపల్లి ప్రజలు కోరుతున్నారు.

# హైడ్రా పేరుతో హల్చల్ చేస్తున్నారు..!

● హామీల అమలలో ప్రభుత్వం విఫలం ● ఎంపి డికె అరుణ



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు26): ఇచ్చిన హామీలు సక్రమంగా అమలు చేయకుండా, ప్రజల దృష్టిని మరల్చడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరుతో హల్చల్ చేస్తుందని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ మండిపడ్డారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండలంలోని రాయికల్, అన్నారం గ్రామాల్లో బిజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి డికె అరుణ మాట్లాడుతూ బిజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమం త్వరలోనే ముగుస్తుందని , కార్యకర్తలంతా పెద్ద మొత్తంలో సభ్యత్వ నమమోదు చేపట్టాలని కోరారు. అన్ని రంగాల్లో దేశాన్ని ముందుకు తీసుకుపోతున్న బీజేపి పార్టీని బలపరిచేందుకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గడప, గడపకు తీసుకు పోయినప్పుడే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యదిక స్థానాల్లో విజయం సాదిస్తామని తెలిపారు. రైతులకు వానాకాలం ఇవ్వాల్సిన రైతుబదును యాసంగి సీజన్ దగ్గర పడుతన్నా నేటికి ఇవ్వకుండా ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. మహిళలు బిజేపి సభ్యత్వానికి ఆసక్తి చూపడం సంతోషకరమైన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్దన్ రెడ్డి, అందెబాబయ్య, జిల్లా సభ్యత్వ సహా ప్రముఖ్ కందూరి మనోహర్ రెడ్డి, పార్లమెంటు కో కన్వినర్ అముదాపురం నర్సింహ్మా గౌడ్ ,సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, వంశీకృష్ణ, విజయ్ భాస్కర్, మోహన్ సింగ్, లష్కర్ నాయక్, మురళి, లక్ష్మీకాంత్ రెడ్డి, వెంకనోళ్ల నర్సింహ్మా, వెంకటేశ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల పట్టాలు ఇచ్చేంత వరకు టియుడబ్ల్యూ ఐజేయు యూనియన్ పోరాడుతుంది

### యూనియన్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాల్‌రాజ్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 26) : ప్రభుత్వం అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల పట్టాలు ఇచ్చేంత వరకు టియుడబ్ల్యూ (ఐజేయు) యూనియన్ పోరాడుతుందని మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాల్‌రాజ్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలోని ఎస్‌బిఆర్ గార్డెన్‌లో టియుడబ్ల్యూ (ఐజేయు) యూనియన్ ఘట్‌కేసర్, మేడిపల్లి జర్నలిస్టు సమావేశం నియోజకవర్గం అధ్యక్షుడు వెల్లంకి జైపాల్ రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాల్గొని మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల పట్టాలు ఇచ్చే విధంగా యూనియన్ జర్నలిస్టుల నుండి ధరఖాస్తులు స్వీకరిస్తుందని, అర్హులైన ప్రతి జర్నలిస్టు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యూనియన్ ద్వారా సేకరించిన ధరఖాస్తులను ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి అందివ్వడం జరుగుతుందని అన్నారు. దీనికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. ఇళ్ళ స్థలాల కోసం ధరఖాస్తు చేసుకునే జర్నలిస్టులు ఏదైన జర్నలిస్ట్ కో ఆపరేటివ్ సొసైటిలలో ఉంటే అక్కడ సభ్యత్వాలు రద్దు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతుల వెంకట్రాంరెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శులు వేముల గోవింద్ రాజ్ గౌడ్, దొంతుల రాజురెడ్డి, ఘట్‌కేసర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండకాళ్ళ నర్సింహా, మేడిపల్లి ప్రెస్ క్లబ్ అద్యక్షులు కె.ఎలయ్య, నర్సింహా రెడ్డి, ప్రెస్ క్లబ్‌ల కార్యవర్గం సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జంతు జనన నియంత్రణ కేంద్రం ప్రారంభం



జంతు జనన నియంత్రణ కేంద్రంలో వైద్యులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 26): కుక్కల జనన నియంత్రణ కేంద్రం ఏర్పాటుతో కుక్కల బెడద నుంచి ఉపశమనం లభించిందని మున్సిపల్ చైర్మెన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం కొడంగల్ పట్టణంలోని పశువైద్యశాలలో జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం కొడంగల్ పట్టణంలోని కాలనీల్లో పట్టుకొచ్చిన కుక్కలకు జంతు జనన నియంత్రణ కేంద్రంలో పశువైద్యులు శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, జిల్లా పశువైద్యాధికారి సదానందం, కొడంగల్ వైద్యాధికారి నోహ, వైద్యులు అతిరామ్, పరమేశ్, సుజాతలీ, పర్సాపూర్ మాజీ సర్పంచ్ సయ్యద్ అంజద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్య జాగ్రాతలు పాటించాలి

### – చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 26) : ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ నారపల్లి 15వ వార్డు పరిధిలోని కమ్యూనిటీ హాల్ ఆవరణలో స్థానిక కౌన్సిలర్ అబ్బవతిని సరితస్వామి ఆధ్వర్యంలో ప్రాంతీయ హోమియోపతి పరిశోదన సంస్థ హబ్సిగూడ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత హోమియో వైద్య శిభిరాన్ని గురువారం చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణం, తినే ఆహారం, ఇలా ప్రతిది కాలుష్యం కావడం కొత్త వ్యాదులు వస్తున్నాయని, వయస్సులతో సంబంధం లేకుండా వస్తున్న వ్యాదుల పట్ల జాగ్రత్తగా ఉండాలి అంటే ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం ఆనందంగా ఉంటుందని అన్నారు. ఇలాంటి ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న హోమియోపతి పరిశోధన సంస్థ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ శిభిరంలో దాదాపు 193 మంది పైగా ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్ హరిప్రసాద్ రావు, వైద్యులు హిమ బిందు, దీప్తి గిల్లా, సాయి కిరణ్, ప్రసన్న, లక్ష్మి, నాయకులు అబ్బవతని నరసింహ, ఆకిటి బాల్‌రెడ్డి, శివా రెడ్డి, మీసాల సురేష్, వివిధ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిభిరాని ప్రారంభిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, కౌన్సిలర్ అబ్బవతిని సరితస్వామి.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



కొడంగల్‌లో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 26): వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రజాకార్లను ఎదిరించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీడీవో ఉషశ్రీ, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ మాట్లాడుతూ భూమి, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం రజాకర్లకు వ్యతిరేకం గా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అన్నారు. రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షు డు వెంకటయ్య, కొడంగల్ పట్టణ గౌరవ అధ్యక్షుడు చంద్రప్ప, అధ్యక్షుడు ముత్యప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోషాధికారి రవి, బాలరాజ్, రఘు, అంజి, తుంకిమెట్ల అంజిలయ్య, ప్యాలమద్ది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పనికి రాని వస్తువులకు కళానైపుణ్యతను జోడించినప్పుడు ఆకర్షనీయమైన వస్తువులుగా మారుతాయి

- చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



పాత టైరును పూలతొట్టిగా మార్చడాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 26) :
పనికి రాని వస్తువులను కాస్తా కళా నైపుణ్యతలుతోడైనప్పుడు ఆకర్షనీయంగా మారి ఆహ్లాదకరమైన వాతావర ణాన్ని అందిస్తాయని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి సంస్కృతి టౌన్‌షిప్ ఆక్సిజన్ పార్కులో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం పరిసరాలలో పనికిరా ని టైర్లు, చెక్కలతో తయారు చేసిన వివిధ కళా కృతులను పార్కును చైర్మన్ సందర్శి ంచారు. ఆయన మాట్లాడుతూ సందర్శకులకు మంచి ఆహ్లాదకరమైన వాతావర ణం కల్పించే విధంగా పనికి రాని వస్తువులతో వివిధ కళాకృతులు చేయడం హర్షనీయమని, సృజనాత్మకత ఉన్నప్పుడే ఇలాంటీవి సాధ్యమైతాయని అన్నారు. ప్రతి ఒక్కరు ఎప్పటికప్పుడు ఇంటి పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకునే విధంగా కృషి చేయాలని, పనికి రాని వస్తువులు ఉన్నప్పుడు వాటికి కళానైపుణ్య తలు జోడించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్ హరిప్రసాద్ రావు, పోచారం మాజీ ఉపసర్పం చ్ ఆకిటీ బాల్‌రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్ఫెక్టర్ వాణి, టౌన్‌షిప్ వాసులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

- తెలంగాణ తల్లిగా గుర్తించాలి
- కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య



యాలాల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26): మండలం కేంద్రంలో కేవీపీస్ (కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం) ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు బహుజన చైతన్యానికి మహిళా శక్తికి ప్రతి కాగా నిలిచిన చిట్యాల చాకలి ఐలమ్మ తెలంగాణ విముక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అనేక రకాలుగా పోరాటాలు చేసి మహిళ లోకానికే స్ఫూర్తిదాయకంగా నిలిచిన చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా గుర్తించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొప్పుల నర్సిములు,కొంగి రవికుమార్,బోయిని సాయిలు, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.



మన ఊరు మన బడి బిల్లులు చెల్లించాలని నిరసన
దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 26):

# వీరవనీత చాకలి ఐలమ్మ

### బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్



మేడిపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26):
వీరవనీత చాకలి ఐలమ్మ పోరాట పటిమ ప్రతీ ఆడబిడ్డకు స్ఫూర్తిదాయకమని బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. ఈ మేరకు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగానివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం ఓ మగువా చూపిన తెగువ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ నాగలింగం,కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మా రెడ్డి,కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, నాయకులు పులకండ్ల జంగారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం
27 సెప్టెంబర్ 2024

# చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు

## ★నివాళ్లు అర్పించిన మేయర్ పారిజాత రెడ్డి





బాలాపూర్, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 26): వీరనారి చాకలి ఐలమ్మ 129 జయంతిని బండగ్‌పేట్ మున్సిపల్ కార్పోరేషన్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బాగంగా మేయర్ పారిజాత నర్సింహరెడ్డి, కార్పోరేటర్లతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. అనంతరం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా కార్పోరేటర్లతో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డీప్యూటీ మేయర్ ఇబ్రాహింశేఖర్,కమీషనర్ రఘు,కార్పోరేటర్లు సూర్ణగంటి ఆర్జున్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఇంద్రసేనా,రామ్‌రెడ్డి, చుక్క శివకుమార్, డీఈఈ జ్యోతి, నాయకులు రాళ్లగూడెం సంతోషా, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, నాగేశ్వర్‌రావు, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

★ బాలాపూర్ మండల రజక సంఘం అధ్యక్షులు బాల్‌రాజ్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మేయర్ పారిజాత నర్సింహరెడ్డి పాల్గొని చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... తెలంగాణ మహిళల ఆత్మాభిమానికి, గౌరవానికి, తెగువకు ప్రతిరూపం ఐలమ్మ అని కొనియాడారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, నాయకులు జైహింద్, వీర్రాజు, అంజు, బాల్‌రాజ్, యాదయ్య, అనురాధ, సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి పాడి ఆవులు మృతి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు26): ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని రంగంపల్లి గ్రామంలో విద్యుత్ ఘాతానికి గురై నిరుపేద రైతుకు చెందిన పాడి ఆవులు మృత్యువాత పడ్డాయి. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని రంగంపల్లి గ్రామానికి చెందిన జవాజి లింగం యాదవ్ తనకున్న పది గుంటల భూమి విక్ర యించగా వచ్చిన సొమ్ముతో రెండు పాడి ఆవులను కొనుగోలు చేశాడు. వాటి ద్వారా వచ్చే పాలను అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకునే వాడు. అయితే గురువారం నాడు ఎప్పటిలాగే ఆవులు మేత మేస్తుండగా హైటెన్షన్ విద్యుత్ వైర్లు వాటి మీద పడడంతో అవి అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ అనుకోని సంఘటనతో పాడి రైతు లింగం కుటుంబం జీవనాధారం కోల్పయింది. చనిపోయిన పాడి ఆవుల విలువ రు. 1 లక్షా 80 వేలు ఉంటుంద ని ప్రభుత్వం తమను ఆదుకోవాలని లింగం కుటుంబం వేడుకుటుంది.

## నేడు వీధి కుక్కలకు రేబిస్ టీకాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26):ప్రపంచ రేబీస్ డే సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ షాహినగర్ లో నేడు ఉదయం 8గంటల నుండి 1గంటల వరకు వీధి కుక్కలకు సామూహిక రేబిస్ టీకా డ్రైవ్ ను నిర్వహించనున్నట్టు మున్సిపల్ కమిషనర్ అల్లూరి వాణి రెడ్డి తెలిపారు. మున్సి పాలిటీలోని అన్ని వీధి కుక్కలకు రేబీస్ వ్యాక్సిన్ వేయాలనే లక్ష్యంతో హైదరాబాద్ ఎన్ జిఓ యొక్క బ్లూ క్రాస్ అంతర్జాతీయ సంస్థలు, మిషన్ రేబిస్ వరల్డ్ వెటర్నరీ సర్వీసెస్ సహకారంతో కుక్కలకు రేబీస్ టీకాలు వేయడం జరు గుతుందని కమిషనర్ తెలిపారు. మున్సిపాలిటీలో రేబిస్ కారణంగా ఎటువంటి మానవ మరణాలు సంభవించకుండా ఈ వ్యాక్సిన్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నామని, జంతు ప్రేమికులు, స్వచ్ఛంద సేవకులు, సంబంధిత పౌరులందరూ ఈ ఉదాత్తమైన ప్రయత్నానికి మద్దతు ఇవ్వాలని కమిషనర్ కోరారు.

## పౌష్టిక ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం

### సీడీపీవో శాంతి శ్రీ, ఎంపీడీవో సరిత




కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 26): పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం అని సీడీపీవో శాంతి, ఎంపీడీవో సరితలు తెలిపారు. పోషణ్ అభియాన్–2024 కార్యక్రమంలో భాగంగా గురువారం కందుకూరు మండలం లేమూర్‌లో పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీవో, ఎంపీడీవో, లేమూర్ పీహెచ్‌సీ వైద్యురాలు స్వరూపలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ... మనం తీసుకునే ఆహారంలో సోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు. పుట్టిన బిడ్డలకు 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలన్నారు. శాంతీ శ్రీ మాట్లాడుతూ...ఇంద్రదనస్సులో రంగులు 7 అని మనం తినే ఆహారంలో ఏడు రంగుల రకాల ఆహారం తీసుకోవాలన్నారు.తృణధాన్యాలు తప్పని సరిగా తీసుకోవాలని, జంక్‌పుడ్ తీసుకోవద్దని చూచించారు. ఎంపీడీవో మాడ్లాడుతూ...పోషకాలతో కూడిన ఆహారంతీసుకోవాలని, మొలకెత్తిన చిరుదాన్యాలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యం ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సూపర్ వైజర్ శ్రీలత, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ వాటర్ మెన్‌లకు న్యాయం చేయాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 26): గ్రామ పంచాయతీలలోని వాటర్ మెన్‌ల సమస్యలు పరిష్కరించాలని యూనియన్ అధ్యక్షుడు బండి సత్తయ్య డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో 48 గ్రామాల వాటర్ మెన్‌లు పాల్గొని నూతన కమిటీ ఎన్నుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్ని ప్రభుత్వాలు మారిన వాటర్‌మెన్స్‌ల బాధలు తీరడం లేదన్నారు. ఎంపీడీవో ప్రత్యేక చొరవతీసుకుని జీతాలు పెంచాలని, టీఏ,డీఏ, గుర్తింపు కార్డులను ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లాలని వారు కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు యాచారం అనిల్, సెక్రటరీ నల్ల కిషన్, కోశాధికారి పెంటయ్య, సహాయ కార్యదర్శి రేవేళ్ల భిక్షపతి, వాటర్‌మెన్‌లు పాల్గొన్నారు.

## చెరువుకట్టను ధ్వంసం చేసినవారిపై కేసు నమోదు




మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 26): మాడ్గుల మండలం గిరికొత్తపల్లి గ్రామశివారులోని రంగ సముద్రం చెరువుకట్టను సుమారు 10మీటర్ల పొడవున ట్రాక్టర్ సహాయంతో ధ్వంసం చేసి, అదే గ్రామశివారు సర్వే నెంబర్ 33లో మట్టితో కట్టలు వేసి చెరువులోకి సహజ నీటి ప్రవాహాన్ని అడ్డుకున్నవారిపై మైనర్ ఇరిగేషన్ శాఖ ఏ.ఇ.ఇ చంద్రకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు మాడ్గుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జగదీష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గిరికొత్తపల్లి గ్రామ రంగ సముద్రం చెరువుకట్టను అదే గ్రామానికి చెందిన ఏలె దేవితో పాటు మరికొందరు ట్రాక్టర్ సహాయంతో 10మీటర్ల మేర ధ్వంసం చేయడంతో పాటు సర్వే నెంబర్ 33లో ఎఫ్‌టిఎల్ పరిధిలో చెరువులోకి సహజ నీటి ప్రవాహాన్ని అడ్డుకునేందుకు మట్టితో కట్టలు వేసి చెరువు అలుగును ధ్వంసం చేసినట్లు చిన్ననీటి పారుదలశాఖ ఏ.ఇ.ఇ చంద్రకాంత్‌కు సమాచారం అందడంతో గురువారం ఆయన రంగసముద్రాన్ని సందర్శించి చెరువు కట్ట, అలుగును ధ్వంసం చేసినవారిపై చట్టపరమైన చర్యలకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సి.ఐ వెల్లడించారు.ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ వివరించారు.

## పిఆర్‌టియు ఆధ్వర్యంలో నూతన ఎంఇఓకు సత్కారం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 26): ఆమనగల్లు మండల నూతన ఎంఇఓగా బాధ్యతలు చేపట్టిన పగిడిపాల పాండును గురువారం పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం మండల కమిటి నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు మండల అధ్యక్షులు ఎ. మల్లేశ్వర్, ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు భాస్కర్‌రావు, మహిళా ఉపాధ్యక్షురాలు మమతలు మండల కమిటి నాయకులతో కలిసి నూతన ఎంఇఓను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల కార్యదర్శి నల్‌రాజ్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ జన్మదిన వేడుకలు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 26): మాజీ ప్రధానమంత్రి, ఆర్థిక మంత్రి మన్మోన్ సింగ్ జన్మదిన వేడుకల ఘనంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలో మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేసి రాజీక రంగంలో ప్రవేశించి ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా భారత దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దడంలో గొప్ప పాత్ర పోషించాడన్నారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాణప్రతాప్‌రెడ్డి, సీనియర్ నాయకులు డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, మండల ఉపాధ్యక్షుడు సయ్యద్ అజీజ్, సబావత్ లచ్చానాయక్, జి.ప్రశాంత్‌కుమార్, సురసాని రామ్‌రెడ్డి, కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, ఎగ్గిడి జగదీష్. గుండ్ర సుధాకర్‌రెడ్డి, సురసాని గోపాల్‌రెడ్డి, రాజు, నర్సింహ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి మున్సిపాలిటీలో మున్సిపల్ సిబ్బందికి హెల్త్ క్యాంపు



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 26) : మున్సిపల్ సిబ్బంది నిరంతరం పనులు నిర్వహిస్తూ తమ ఆరోగ్యాలను సైతం లెక్క చేయకుండా పని చేస్తారని నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. గురువారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అధ్యక్షతన హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్‌చైర్మెన్ హాజరయ్యారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది వైద్య పరీక్షలు చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. మున్సిపల్ సిబ్బంది నిరంతరం పనులు నిర్వహిస్తుంటారని, వారి ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా పని చేస్తారని గుర్తు చేశారు. కానీ మున్సిపల్ సిబ్బంది తమ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలన్నారు. కావున హెల్త్ క్యాంపులను సద్వినియోగించుకోవాలన్నారు. ఈ మేరకు మున్సిపాలిటీ తరపున తాము అండగా ఉంటామని వివరించారు. ఎవరికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్రావణ్, మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ జవాన్ మహిపాల్, రవి, స్లీపర్లు, కామాటిలు తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ ఛైర్‌పర్సన్‌గా బరిగేల హేమలతరాజుగౌడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 26): హైకోర్టు, రంగారెడ్డి జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు గురువారం తుక్కుగూడ మున్సిపాలిటీ కార్యాలయంలో కందు కూరు ఆర్డీవో అనంతరెడ్డి ఆధ్వర్యంలో తుక్కుగూడ మున్సిపల్ ఛైర్ పర్సన్‌గా బరిగేల హేమలత రాజుగౌడ్ ప్రమాణస్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ బరిగేల హేమలత రాజుగౌడ్ మాట్లాడుతూ... ప్రజలందరికి అందుబాటులో ఉండి తుక్కుగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.రాజకీయలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో కమీషనర్ వెంకట్‌రాం,వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు బోద యాదగిరిరెడ్డి, మాజీ ఛైర్మన్ కాంటేకార్ మధుమోహన్, తూర్ప అనితజయరాజ్, ఎరుకల శివకుమార్‌గౌడ్, మౌనికమహేందర్, పద్మశివయ్యగౌడ్, బాకీ విలస్, రెడ్డిగళ్ల సుమన్, భవనసుధాకర్, లావణ్యారాజు, రాజుముదిరాజ్, అధికారులు పర్వతాలు మల్లేష్, భార్గవ్‌రెడ్డి, వెంకటేష్, వెంకటరఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

# గడ్డి కోత మిషన్ కొనుగోలు చేయలేదని ఎంపీడీవోను సస్పెండ్ చేసిన కలెక్టర్

- యాచారంలో ఎంపీడీవో, పంచాయతీ సెక్రటరీలు నల్ల బ్యాడ్జీలతో నిరసన - నెల జీతం సగం గ్రామపంచాయతీ అభివృద్ధి కోసమే ఖర్చు - గ్రామపంచాయతీలకు బడ్జెట్ కేటాయించాలని పంచాయతీ సెక్రటరీల డిమాండ్



యాచారం మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26): నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం ఎంపీడీవో మంజుల, పంచాయతీ కార్యదర్శి నాగరాజును గడ్డి కోత మిషన్ కొనుగోలు చేయలేదని వాళ్ళు మార్లు చెప్పిన పట్టించుకోకపోవడం పనుల్లో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని నల్లగొండ జిల్లా కలెక్టర్ వారిని బుధవారం సస్పెండ్ చేశారు. ఎంపీడీవో, పంచాయితీ సెక్రెటరీ ఉద్యోగంలో తొలగించడం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. నల్లగొండ జిల్లాలో సుమారు 84 మంది ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు ముక్కుమ్మడిగా సెలవులు ప్రకటించారు. ఈ ఉద్యమం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపించింది. యాచారం మండల కార్యాలయం ముందు పంచాయతీ సెక్రటరీలు నల్లబ్యాడ్జీలతో నిరసన:. యాచారం మండలం పరిషత్ కార్యాలయం ముందు ఎంపీడీవో నరేందర్ రెడ్డి 24 మంది పంచాయతీ కార్యదర్శి నల్ల బ్యాడ్జీలతో నల్లగొండ జిల్లా కలెక్టర్, ఎంపీడీవో, పంచాయితీ సెక్రెటరీ ఉద్యోగంలో తొలగించడం ద్వారా నిరసన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలో డబ్బు లేకపోవడంతో అప్పులు చేసి గ్రామాన్ని అభివృద్ధి దశలో తీసుకెళుతున్నామని సెక్రటరీలు ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే నెల జీతంలో సగం గ్రామ అభివృద్ధి కోసమే ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు. గ్రామపంచాయలు అభివృద్ధి జరగాలంటే, రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 11 వరకు పై అధికారులు ఆన్లైన్ మెసేజ్ లతో ఇబ్బంది పెడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ సెక్రటరీల ఉద్యోగాలు పని భారంగా మారడం వల్ల అనేకమందికి గుండెపోటుతో మరణిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లు పనిభారం తగ్గించి, గ్రామ పంచాయతీలకు బడ్జెట్ కేటాయించి, అభివృద్ధి దశలను మేమందరం తోడ్పడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి, సూపరింటెంట్ శైలజ, సెక్రటరీలు తిరుపతయ్య, రాజు, రవికుమార్ రెడ్డి, అశోక్, వేణు శోభారాణి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలను సహించే ప్రసక్తి లేదు : శంషాబాద్ తాసిల్దార్





శంషాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26) : శంషాబాద్ మండల పరిధిలోని సయ్యద్ కూడా రెవెన్యూలో 24 సర్వే నెంబర్లు ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను శంషాబాద్ తాసిల్దార్ ఆధ్వర్యంలో నేలమట్టం చేశారు ఈ సందర్భంగా రైతులు ఇది మా పట్టా పొలాల్లో వీటిలో నిర్మాణం చేసుకుంటే తప్పేంటి అని ప్రశ్నించగా ఎమ్మార్వో పట్టాకు సంబంధించిన దస్తావేజులు వివరాలు చూపించాలని ఎమ్మార్వో కదిలించారు ప్రభుత్వ స్థలాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన ఉపేక్షించేది లేదని ఎమ్మార్వో కరాకండిగా చెప్పారు. ఈ భూములు 2010 వరకు ప్రభుత్వ భూములను ఆ తర్వాత మధ్యలో పట్టాలేండని నేడు ధరణిలో ప్రభుత్వ అసైన్స్డమని చూపించడంతో అవకతవకలు ఉన్నాయని గ్రహించి ఎమ్మార్వో ఆధ్వర్యంలో నిర్మాణాలను నిలబట్టం చేశారు. అనుమతులు లేకుండా ఇలాంటి నిర్మాణాలు చేపట్టిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ ఈ సందర్భంగా హెచ్చరించారు శంషాబాద్ మండల పరిధిలో ప్రభుత్వ స్థలాల్లో ఎలాంటి నిర్మాణాలు గానీ ఆక్రమణలు గాని జరిగిన ఇకనుండి ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా శంషాబాద్ తాసిల్దార్ అన్నారు. ఒకవేళ ఇది పట్టా భూమి అని మీరు అనుకుంటే తగిన ఆధారంతో మండల కార్యాలయం వద్ద వచ్చి వివరణ ఇవ్వాలని తాసిల్దార్ ఈ సందర్భంగా వారికి చెప్పారు.

# స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో జి.ఎస్.ఐ ప్రతినిధులు

## కార్యక్రమానికి హాజరైన జిఎస్ఐ డిప్యూటీ డైరెక్టర్ జనరల్



అబ్దుల్లాపూర్ మెట్టు మేజర్ న్యూస్ :(సెప్టెంబర్-26) : భారతీయ భూవైజ్ఞానిక సర్వే శిక్షణా సంస్థ %+ూ×% బండ్లగూడ నాగోల్, హైదరాబాద్ కార్యాలయం వారి అధ్వర్యంలో గురువారం ఉదయం పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ, తట్టి అన్నారం, ఆర్.కె. నగర్ కాలనీ లో స్వచ్ఛతే సేవ స్వభావ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత 4.0 అనే మెగా స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించారు.ఈ స్వచ్ఛతే సేవ కార్యక్రమాన్ని డా.మాథ్యూ జోసెఫ్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమములో సంస్థ ఉన్నతాధికారులు, ఉద్యోగస్తులు, సిబ్బందితో పాటు పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ కమీషనర్ శ్రీ. ఎస్. రవీందర్ రెడ్డి, ఇంచార్జి చైర్మన్ పర్సన్ శ్రీమతి. చామా సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, సఫాయి కార్మికులు మరియు తట్టిఅన్నారం మరియు ఆర్కేనగర్ కాలనీ కి చెందిన ప్రజలుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ స్వచ్ఛతే సేవ 4.0 కార్యక్రమంలో భాగంగా ఆర్.కె. నగర్ 15, 17 వార్డులలో వనస్థలి హిల్స్ యూనిసెంట్ స్కూల్ పరిధిలో రహదారి ఇరువైపుల ఉన్న చెత్తను శుభ్రం చేసి తొలగించడం జరిగింది.

# నూతన ఎస్టీటీ మండల కమిటీ అధ్యక్షుడి ఎన్నిక



మొయినాబాద్ మేజర్ న్యూస్ : నూతన ఎస్టీటీ ఉపాధ్యాయుల కార్యవర్గ సమావేశంలో మండల అధ్యక్షుడు ఎన్నిక గురువారం జరిగింది ఈ ఎన్నిక ఉపాధ్యాయుల జిల్లా కో కన్వీనర్ శ్రీనివాస్ గణేష్ ఆధ్వర్యంలో నూతన కమిటీ వేసి ఏకగ్రీవంగా ఎస్జిటి ఉపాధ్యాయుల మండల గౌరవ అధ్యక్షునిగా వెంకటరామిరెడ్డి మండల అధ్యక్షుడిగా రామచంద్రయ్య నో ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా కో కన్వీనర్ గణేష్ మాట్లాడుతూ మండలంలో నూతనంగా కమిటీ ఏర్పాటు చేయడం పై ఉపాధ్యాయులు అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు నూతనంగా ఎన్నికైన మండల గౌరవ అధ్యక్షుడు మండల అధ్యక్షుడు ఉపాధ్యాయుల సమస్యలు తీర్చేందుకు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు ఎం స్వప్న ప్రధాన కార్యదర్శి రవికాంత్ రెడ్డి కోశాధికారి జి వెంకటేశం అదనపు కోశాధికారి వెంకటలక్ష్మి సలహాదారులు వేణు కుమార్ కృష్ణ మీడియా కన్వీనర్ సంతోష్ లను కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు అనంతరం ఎన్నికైన ఉపాధ్యాయులతో శాల్వాలతో సత్కరించారు.



# మంత్రులను కలిసిన గడ్డి అన్నారం పాలకవర్గం

## -చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కరాచారి, డైరెక్టర్లు





అబ్దుల్లాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్- 26) : తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పండ్ల మార్కెట్ గడ్డి అన్నారం పాలకవర్గం ఏర్పాటుకు కృషిచేసిన మంత్రులు రోడ్లు భవనాలు, సినీ ఫోటోగ్రఫీ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం పొన్నం ప్రభాకర్ ను బంజారాహిల్స్ లోని వారి నివాసాల వద్ద గురువారం మార్కెట్ కమిటీ చైర్మన్, చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కరాచారి, డైరెక్టర్లు మంత్రులను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వారు మాట్లాడుతూ... ఆసియా ఖండంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్ అయినా గడ్డి అన్నారం మార్కెట్ కమిటీకి మాకు బాధ్యతలు అప్ప చెప్పినందుకు మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అదేవిధంగా మాపై ఎంతో నమ్మకంతో మాకు బాధ్యతలు ఇచ్చినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా... కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జైపాల్ రెడ్డి అంజయ్య..మేకం లక్ష్మి..మచ్చేందర్ రెడ్డి..రఘుపతి రెడ్డి%ౌ%గణేష్ నాయక్ %ౌ%నరసింహ..బండి మధుసూదన్ రావు%ౌ%నవరాజ్%ౌ%గోవర్ధన్ రెడ్డి..వెంకట్ గుప్తా ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

### రుణమాఫీ చేయాలని దీక్ష: ఎమ్మార్వోకు వినతి పత్రం - మల్తూంకర్ శివాజీ



కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26): రైతు రుణామాపి చేయాలని శాంతియుత దీక్ష ,అనంతరం ఎమ్మార్వో అజం అలి కీ విన తిపత్రం సమర్పించారు. గురువారం కేశంపేట మండల కేంద్రంలో రైతులతో కలసి అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఉదయం 10 గంటలకు రైతు రుణమాపి కాని, రైతుల కోసం ఒక్కరోజు దీక్ష చేపపట్టీన, రైతు ఐక్య వేదిక నాయకులు మల్తూంకర్ శివాజీ అనంతరం ఎమ్మార్వో కు రైతులకు అందరికీ రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా చేయాలని మరియు వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఫసల్ బీమా . ఇవ్వాలని వినతి పత్రం ఇచ్చారు ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బస్సుల సంఖ్య పెంచాలి

## ఉచిత బస్సుతో విద్యార్థులు, ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం



చేవెళ్ల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26)రాష్ట్రంలో బస్సుల సంఖ్య పెంచి విద్యార్థులు, ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్డిమాండ్ చేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) చేవెళ్ళ శాఖ అధ్యర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బస్సుల సంఖ్య పెంచాలని, ఉచిత బస్సుల పేరుతో విద్యార్థులను, ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. బస్సులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం, అధికారులు నిమ్మకునీరెత్తినట్లు ఉన్నారని ధ్వజమెత్తారు. చాలా గ్రామాలకు బస్సులు రావడంలేదని, బస్సులు రాకపోతే విద్యార్థులు ఎలా కళాశాలలకు, పాఠశాలకు వస్తారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థుల పాత్ర కీలకమన్నారు. బస్సుల సమస్య తీర్చకపోతే విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ధర్నా చేస్తున్న విద్యార్థులను పోలీస్ లు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కుర్వ మహిపాల్,హరికృష్ణ,శివ, కిషోర్,విజయ్,ప్రశాంత్, అనిల్,నితీష్,విష్ణు , హరికిష్ణ,ప్రణయ్,హరీష్, శివకుమార్,ఆకాశ్, శివరాజేష్,శంకర్ , ప్రవళిక,నవ్య లక్ష్మి ,అశ్విని,అఖిల, విద్యార్థి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాట యోధురాలు



చేవెళ్ల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26) తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన యోధురాలు చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా చెప్పుల మండల కేంద్రంలోని ఆమె విగ్రహానికి ఎమ్మెల్యే కాల యాదయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తికి ప్రతీక. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆమె చూపిన తెగువ అందరికీ ఆదర్శమని తెలిపారు. రాష్ట్ర సాధన పోరాటంలో నిత్య స్మరణీయురాలు చిట్యాల ఐలమ్మ అని అన్నారు. బహుజనులు పెద్ద ఎత్తున ఉద్యమంలో భాగస్వామ్యం కావడంలో ఆమె స్ఫూర్తి ఎక్కువ అని తెలిపారు. ఉద్యమ పోరాటంలో మహిళల పాత్ర అసమానమైనది అని చాటి చెప్పిన యోధురాలు ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో చేవెళ్ల ఏం సి చైర్మన్ పెంటయ్య గౌడ్, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, కృష్ణారెడ్డి, పడాల రాములు, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, రజక సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు,వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆమనగల్లు సిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిసిహెచ్ఎస్

- ఆసుపత్రి రికార్డులు, నూతన భవన నిర్మాణ పనులు పరిశీలించి పలు సూచనలు
- అంటువ్యాధులు ప్రభలకుండ ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశాలు
- విధులపట్ల అలసత్వం వహిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించిన డిసిహెచ్ఎస్ రాజు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 26): ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటి హెల్త్ సెంటర్‌ను రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్.హాస్పిటల్ సర్వీసెస్ (డిసిహెచ్ఎస్) రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా సామాజిక ఆరోగ్యకేంద్రం రికార్డులను పరిశీలించి వైద్యాధికారి, నర్సింగ్ ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు సిహెచ్ సిలో నమోదైన విషజ్వరాల కేసులు, అందించిన చికిత్స గురించి ఆరా తీశారు. అదేవిధంగా ఔట్ పేషెంట్, ఇన్‌పేషెంట్, గర్భిణి స్త్రీలకు సంబంధించిన చికిత్సల వివరాల రికార్డులు, కుక్క, పాము, కోతి కాట్లకు సంబంధించిన వ్యాక్సిన్ రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ట్రామా కేర్, గర్భిణీల డెలివరీకి, ఎమ్.సి.హెచ్ , ప్రమాదాలకు గురైనవారికి చికిత్సలపై నూతనంగా విధుల్లో చేరిన నర్సులకు శిక్షణ ఇప్పించడం ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. గర్భిణీలకు సేవలందించుటకు స్పెషలిస్ట్ అయిన గైనకాలజిస్ట్ ను సిహెచ్‌సికి కేటాయించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం సిహెచ్‌సి నూతన భవననిర్మాణ పనులను పరిశీలించి నిర్మాణ కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. అదేవిధంగా మెడికల్ ఆఫీసర్ పరీక్షిత్ నరేంద్ర, వైద్యులతో ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల వివరాలను అడిగితెలుసుకుని పాము కాటు, కుక్క కాటు, కోతి కాటు కు అందుబాటులో ఉన్న మందుల గురించి వివరాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాల నేపథ్యంలో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి విషజ్వరాలు, శ్వాసకోశ వ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రభలకుండ ప్రజలను అప్రమత్తం చేయాలని, సిహెచ్‌సిలో రోగులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ విధుల పట్ల ఎలాంటి అలసత్వం వహించరాదని ఆదేశించారు. వైద్య సిబ్బంది విధిగా సమయపాలన పాటించాలని, విధుల పట్ల అలసత్వం వహించేవారిపై కఠిన చర్యలు తప్పవని డిసిహెచ్ఎస్ రాజు హెచ్చరించారు. సిహెచ్‌సిలో కుక్కకాటు, పాము , కోతికాటుకు సంబంధించిన వ్యాక్సిన్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రి ని





సందర్శించిన సమయంలో ఆయన వెంట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరీక్షిత్ నరేంద్ర, వైద్యులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ మహమూనా,హెడ్ నర్స్ ఏసుమణి, నర్సింగ్ ఆఫీసర్లు అలివేలు, జ్యోతి, సంపూర్ణ, దేవేందర్, మునీరా, ఫార్మాసిస్ట్ ఇందిర, ల్యాబ్ టెక్నీషియన్ వేణు, వైద్య సిబ్బంది గోపాల్ రెడ్డి, గుజ్జరి శ్రీను, సురేష్, పవన్, సలీమా, మంగ, శాంతి తదితరులు ఉన్నారు.

# తాగుబోతులకు అడ్డాగా మారిన వ్యవసాయ మార్కెట్‌యార్డ్

## ★అసాంఘీక కార్యక్రమాలు, తాగుబోతులకు నిలయంగా మార్కెట్‌యార్డ్‌లోని రైతు విశ్రాంతభవనం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 26): ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి పాలకవర్గం పదవీకాలం గత కొన్ని నెలల క్రిందట ముగిసి నూతన కమిటి ఏర్పాటుకాకపోవడంతో మార్కెట్‌యార్డ్ రాత్రిపూట తాగుబోతులకు అడ్డాగా, అసాంఘీక కార్యక్రమాలకు నిలయంగా మారినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పట్టించుకునేవారు కరువై మార్కెట్‌యార్డ్ ఆవరణ మొత్తం పిచ్చిమొక్కలు, కంపచెట్లతో కళావిహీనంగా మారింది. అంతేగాకుండ ఈ ఆవరణలోకి పెద్ద సంఖ్యలో పందుల గుంపులు చేరి రైతులు తెచ్చిన ధాన్యంను కలుషితం చేయడంతో పాటు పరిసరాలను తీవ్ర దుర్గందం చేస్తున్నట్లు స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. ఆమనగల్లు మార్కెట్‌యార్డ్‌కు ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్, మాడ్గుల మండలాలకు చెందిన రైతులు, మహిళా రైతులు ధాన్యంను విక్రయానికి తెచ్చి ఆవరణలో ఆరబెడ్తుంటారు. కాగా రాత్రిపూట ఇక్కడ వాచ్‌మెన్ వున్నప్పటికి తాగుబోతులు మార్కెట్‌యార్డ్‌లోని రైతు విశ్రాంత భవనం వద్దకు, అదే విధంగా యార్డ్‌లోని ట్రేడర్ల షెట్టర్ల ముందు పదుల సంఖ్యలో చేరి వీరంగం సృష్టిస్తున్నట్లు పలువురు రైతులు మేజర్‌న్యూస్‌తో వాపోయారు. కాగా ఈనెల 2న రాత్రి 10-35గంటల సమయంలో మార్కెట్‌యార్డ్‌లో తాగుబోతులు వీరంగం సృష్టిస్తుండగా కొందరు రైతులు ఇచ్చిన సమాచారం ఏఎస్ఐ బాల్‌రెడ్డి , పెట్రోలింగ్ పోలీసులు అక్కడికి చేరుకొని తాగుబోతులను చెదరగొట్టారు. ఇప్పటికైనా మార్కెట్‌యార్డ్‌లో తాగుబోతుల వీరంగానికి అడ్డుకట్ట వేసేలా పోలీసులు పకడ్బంది





చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను జనావాసాలకు దూరంగా తరలించాలి

- ఈ నెల 10న హైకోర్టు తుది తీర్పు వెల్లడి
- ఫలించిన తాండ్ర వీరేందర్ రెడ్డి పోరాటం



కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 26): పచ్చని పంట పొలాలలో స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను నెలకొల్పడంతో పంటలు పండక రైతులు రోడ్డున పరిశ్రమలను మూసివేయాలని పోరాటాలు చేసిన ఫలితం దక్కలేదు. 2005 సంవత్సరంలో మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి తో కలిసి రైతులు నియోజకవర్గంలోని స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను మూసివేయాలని హైకోర్టులో ఫీల్ దాఖలు చేశారు. నాటి నుంచి సాగిన పోరాటంలో రైతులకు అనుకూలంగా ఈనెల 10వ తేదీన తీర్పు రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చీఫ్ జస్టిస్ హాలోక్ అరధే, శ్రీనివాసరావు కూడిన హైకోర్టు ప్రత్యేక బెంచ్ ఈనెల 10వ తేదీన తీర్పు వెల్లడించింది. జనావాసాలకు కిలోమీటర్ దూరం పరిధిలో ఉన్న పరిశ్రమలను సంవత్సరం లోపల ఇతర ప్రాంతాలకు తరలించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అధికారులకు ధర్మాసనం సూచించింది. పంట పొలాలలో



పరిశ్రమలను నెలకొల్పడంతో కాలుష్యం నియంత్రణ కొనసాగిస్తున్నారా లేదా అనే విషయాన్ని రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ రెండు నెలల లోపల నివేదిక సమర్పించాలని తీర్పులో వెల్లడించారు. పరిశ్రమల వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని వెల్లడించారు. సంవత్సరాల తరబడి రైతులు పరిశ్రమలను మూసివేయాలని ధర్నాలు నిర్వహించిన ఎవరు పట్టించుకోలేదు. సీనియర్ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి రైతుల తరఫున పోరాడి నేడు అనుకూలంగా తీర్పు రావడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పలపల్లి గ్రామ శివారులో ఉన్న ఐరన్ పరిశ్రమ వల్ల చుట్టుపక్కల గ్రామాల రైతులు నష్టపోయారు. ఈ తీర్పు వల్ల ఇలాంటి పరిశ్రమాలు ఈ ప్రాంతం నుండి తరలిపోయేందుకు అవకాశం ఉన్నట్లు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ స్ఫూర్తి పోరాటం చాకలి ఐలమ్మ



శంషాబాద్, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 26) : శంషాబాద్ మండలం లోని పెద్దతూప్ర గ్రామములో రజాక సంఘం ఆద్వర్యములో భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్పూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా శంషాబాద్ మండల ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గోని పూలమాల వేసి నివాళులు అర్పించారు. అధేవిధంగా పాలమాకుల సిద్దెంతి లో నిర్వహించినటువంటి జయంతి వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు, గ్రామస్థులు మరియు తధితరులు పాల్గొన్నారు. ఐలమ్మ పోరాటాన్ని స్పూర్తిగా తీసుకొని నేడు తెలంగాణ యువత తమ రంగాల్లో పనిచేస్తు అభివృద్ధి సాధించాలని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



షాబాద్ మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 26 ) :షాబాద్ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రజక సంఘం అధ్యక్షుడు చాకలి చంద్రయ్య మాట్లాడుతూ...తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ తెగింపు,పోరాట స్ఫూర్తి ప్రపంచానికి చాటి చెప్పిందని,అదే స్ఫూర్తి అందరిలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తమ్మలి రవీందర్,మాజీ సర్పంచ్ వెంకటయ్య,జడల రాజేందర్ గౌడ్,దండు రాహుల్, మాజీ ఎంపీటీసీ గుండాల అశోక్,గౌరీశ్వర్, తొంట వెంకటయ్య,రాము, ఎండీ అన్వర్, అస్మాత్ పాషా, తమ్మలీ రమేష్,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఎల్పిజి గ్యాస్ ఉత్తర్వుల కాపీను అందజేసిన ఎమ్మెల్యే



షాబాద్ మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 26 ) :షాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం లో చేవెళ్ల శాసనసభ సభ సభ్యులు కాలే యాదయ్య మహాలక్ష్మి ఎల్పిజి గ్యాస్ ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమమునకు హాజరై లబ్ధిదారులకు ఉత్తర్వుల కాపీలు పంపిణీ చేయడం జరిగింది. మండలంలో 37 ప్రజా పంపిణీ దుకాణాలలోని 7216 లబ్ధిదారులకు సంబంధించిన ఉత్తర్వులు మండలమునకు అందినవి అలాగే మండలంలో మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమానికి హాజరై వాటర్ మెన్ లకు శిక్షణ పైతగు సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అపర్ణ, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఆశ వర్కర్లు, అంగన్వాడి ఉపాధ్యాయులు, గ్రామ మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సున్నపు వసంతం, షాబాద్ దర్శన్, షాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసిలు గుండాల అశోక్ కుమ్మరి చెన్నయ్య, నాయకులు దండు రాహుల్ గంధం గౌరీశ్వర్ , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బర్కత్‌పుర శ్రీచైతన్యలో ఘనంగా "ఆరోగ్య భారత్"

హైదరాబాద్, మేజర్‌న్యూస్: స్థానిక బర్కత్‌పురలోని శ్రీచైతన్య టెక్నో పాఠశాల నందు స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా "ఆరోగ్య భారత్" ఘనంగా జరిగింది. చక్కటి ఆరోగ్యం, శుభ్రత అనే అంశాలపై అవగాహన కల్పించే దిశగా ఈకార్యక్రమం సాగింది. ఈకార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యురాలు బి. ప్రత్యూష విచ్చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నేడు సమాజంలోని ప్రతి ఒక్కరు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలని, శుభ్రత విషయంలోను జాగరూకులై ఉండాలని, మంచి ఆరోగ్యమే శ్రేయోదాయకమని అందరూ చక్కటి ఆరోగ్యంతో పాటు మంచి విద్యను అభ్యసిస్తూ సమాజంలో రాణించాలని కోరారు. ప్రిన్సిపాల్ ధనలక్ష్మి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని విద్య, ఆరోగ్యం విద్యార్థులకు రెండు కళ్లలాంటివని రెండింటిపై సునిశిత దృష్టి అవసరమని చెప్పారు.